

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023





నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాలలో చదువుకుంటున్న ధరావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసి ఆత్మహత్యకు కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీ అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ గురువాం ప్రకటనలో కోరారు. ఫిర్యాదు చేసినా కళాశాల ప్రిన్సిపాల్ తగు చర్యలు తీసుకోనందునే ఇటువంటి దురాగాతం జరిగిందన్నారు. సరైన చట్టాలు లేకపోవడం వల్లే ఆడ పిల్లలకు అన్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

మొక్కలు నాటిన కేటీఆర్



నవతెలంగాణ-గణపురం

తహసిల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి కేటీఆర్ గురువారం మొక్కలు నాటారు మొక్కలపైన ట్రీ గార్డులో మంత్రి నేమ్ ప్లేట్ పెట్టడంతో ఈ మొక్కను కచ్చితంగా కాపాడాలని, తమ పేరుతో ఉన్న మొక్కను ఎండనివ్వకుండా ప్రతిక్షణం కాపాడాలని ఆదేశించారు.



మంత్రి కేటీఆర్ పర్యటన సక్సెస్

అట్టహాసంగా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు

- రూ.297.32 కోట్ల పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు







నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో గురువారం జరిగిన రాష్ట్ర ఐటీ,పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ పర్యటన విజయవంతంగా సాగింది. జిల్లాలో రూ.297.32 కోట్ల విలువైన పలు పనులను ప్రారంభించి, మరికొన్ని పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మహిళా శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీని వాసరెడ్డి, మధుసూదన్‌చారితో కలిసి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ముందుగా రూ.కోటి20లక్షలతో నిర్మించిన ఘనపురం తహసిల్దార్ కార్యాలయాన్ని, రూ.4 కోట్లతో నిర్మించిన బీసీ బాలికల గురుకుల పాఠశాలను ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల సౌకర్యార్థం రూ.229 కోట్లతో నిర్మించిన 994 క్వార్టర్లను ప్రారంభించారు. అనంతరం భూపాల పల్లిలో రూ.3కోట్లతో నిర్మించిన ఆర్‌అండ్‌బీ అతిథి గృహాన్ని, సుభాష్ నగర్ కాలనీలో రూ.14.59లక్షలతో నిర్మించిన స్ట్రీట్ వెండార్ స్టాల్స్‌ను, దివ్యాంగుల కోసం రూ.23లక్షలతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం వెలిశాల పల్లిలో రూ.33కోట్లతో నిర్మించిన 544 డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలో రూ.6కోట్ల80లక్షల అంచనాతో చేపట్టే మిషన్ భగీరథ పనులకు, రూ.4.5 కోట్లతో చేపట్టే మినీ స్టేడియం నిర్మాణ పనులకు, రూ.కోటితో చేపట్టే జిల్లా గ్రంధాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని, వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, గండ్ర జ్యోతి, దివ్యాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవరెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ దివాకర్ సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భారీ బందోబస్తు

జిల్లాలో కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రుల పర్యటన ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా ఎస్పీ జే సురేందర్ రెడ్డి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. బుధవారం సాయంత్రం నుంచే పోలీసులు కేటీఆర్ , మంత్రులు పర్యటించే ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సుమారు 1000 మందితో బందోబస్తును కట్టుదిట్టంగా నిర్వహించారు. గణపురంలో దిగింది మొదలు భూపాలపల్లి కార్యక్రమాలు ముగించుకొని వెళ్లే వరకు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాన్వాయ్, హెలిపాడ్ బందోబస్తు, ట్రాఫిక్, పార్కింగ్, బహిరంగ సభ బందోబస్తు సందర్భంగా1 అదనపు ఎస్పి, 9 మంది డీఎస్పీలు, 20 మంది సీఐలు 81 మంది ఎస్ఐలు, 889 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. మంత్రి పర్యటన ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా పోలీసులతో పాటు, ఇతర జిల్లా పోలీసులు సమర్థవంతంగా పనిచేశారని ఎస్పీ అభినందించారు. అదనపు ఎస్పి వి శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు రాములు, రామ్‌మోహన్‌రెడ్డి, భూపాలపల్లి సీఐ రాజిరెడ్డి, రిజర్వు సీఐ రంజిత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు సంతోష్, సతీష్, ఎస్ఐలు కానిస్టేబుల్స్ హెూంగార్డ్స్ పాల్గొన్నారు.



కేటీఆర్‌కు ఘన స్వాగతం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి ఉదయం చేరుకున్న కేటీఆర్‌కు మంత్రులు జి.జగదీశ్వర్ రెడ్డి, దయాకరరావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర, జెస్సీ స్వర్ణలత, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ కేతిరి వాసుదేవరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, కాటారం పిఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి,నాగుర్ల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ శ్రేణులు పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డలో ఏర్పాటుచేసిన ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు పయానమయ్యారు. ఎమ్మెల్యే గండ్ర దంపతులు కృతజ్ఞతలతో కేటీఆర్‌కు వీడ్కోలు పలికారు.



బీజేపీ, కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-భూపాలపల్లి

బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి యువత మోసపోవద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రూ.297.32 కోట్ల విలువైన పలు పనులను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మరికొన్ని పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతిని కుర్చీలో కూర్చోబెట్టి ఆశీర్వదించారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కషి చేయాలని సూచించారు. అనంతరం ఏర్పాటుచేసిన యువకుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువత పాత్ర కీలకమని అన్నారు. రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసానిచ్చారు. జిల్లాలోని పార్టీ నాయకులందరూ ప్రతిరోజు పార్టీ కార్యాలయంలో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలకు కార్యకర్తలకు యువతకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ పటేల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్లు మాడ కమల లక్ష్మారెడ్డి, మేకల రజిత మల్లేష్, ముంజాల రవీందర్, పానుగంటి హారిక శ్రీనివాస్, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి మాజీ పట్టణ అధ్యక్షుడు క్యాతరాజు సాంబమూర్తి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : కేటీఆర్

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. గురువారం గణపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గాంధీనగర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల హాస్టల్ ను మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస రెడ్డి, మధుసూదన చారి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి ప్రారంభించారు. కేటీఆర్ హెలికాప్టర్ లో మండల కేంద్రానికి చేరుకోగానే నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏసీ కోచ్ బస్సులో నేరుగా తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. రూ.కోటి 20 లక్షలతో నిర్మించిన తహసిల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారితో ప్రారంభించారు. అనంతరం గాంధీ నగర్ గ్రామంలో రూ.4 కోట్లతో నిర్మించిన మహాత్మా జ్యోతి బా పూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ ప్రారంభించారు.



సింగరేణి క్వార్టర్స్ ప్రారంభం

మండలంలోని చెల్పూర్ శివారులో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కార్మికుల సౌకర్యార్థం రూ.229 కోట్లతో నిర్మించిన 994 క్వార్టర్లను ప్రారంభించారు. సర్పంచ్‌లు నారగాని దేవేందర్‌గౌడ్, పొట్ల నగేష్, నడిపల్లి మధుసూదన్‌రావు, మాదం మమత సుధాకర్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రరెడ్డి, ఎంపీటీసీలు మోటాపోతుల శివశంకర్‌గౌడ్, మంద అశోక్‌రెడ్డి, చెన్నూరి రమాదేవి మధుకర్, సుధర్మ మలహల్‌రావు, ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో అరుంధతి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



కోల్డ్ స్టోరేజీలను తనిఖీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కోల్డ్ స్టోరేజ్‌లను గురువారం మార్కెట్ అధికారులు తనిఖీ చేశారు. రైతులు మార్కెట్ కు తీసుకువచ్చే మిర్చి సరుకుకు ధర నచ్చక మార్కెట్ పరిధిలోని కోల్డ్ స్టోరేజ్ నందు నిల్వ చేసుకుంటారు. ఈ నిల్వలను గురువారం మార్కెట్ అధికారులు 8 బృందాలుగా ఏర్పడి వివిధ కోల్డ్ స్టోరేజీలలో రైతులు నిల్వచేసిన బస్తాల వివరాలను పరిశీలించారు. సరైన రికార్డులు లేని వారికి నోటీసులు జారీ చేయాలని ఉన్నత శ్రేణి కార్యదర్శి బివి రాహుల్ అధికారులను ఆదేశించారు.

సీపీఐ(ఎం) బస్సు జాతాలను జయప్రదం చేయాలి

- మోడీ విధానాలను ప్రతిఘటించాలి
- బీజేపీకి వ్యతిరేకంగా తెలంగాణవ్యాప్త ప్రచారం
- మార్చి 17న హనుమకొండలో భారీ బహిరంగ సభ
- ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏ చూరి రాక
- రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-మహబూబాబాద్

బీజేపీ ప్రజా కంటక ప్రధాని మోదీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా మార్చి 17 నుండి 30 వరకు మూడు బస్సు జాతల ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. గురువారం స్థానిక పెరుమాళ్ళ జగన్నాథం భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలు, కార్మికుల గురించి కాకుండా కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలను అవలంభిస్తోందన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కట్టబెడుతోందన్నారు. ఆదాని కుంభకోణంతో దేశ సంపద అంతా ఆవిరైందని, ఎల్ఐసీ, ఎస్బిఐ సంస్థల లో పెట్టిన ప్రజల సొమ్ము అంతా పోయిందని అన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై ఐడి దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించిందని ఉపాధి హామీ, ఎరువులు, గ్యాస్ సబ్సిడీలను తగ్గించి వాటి ధరలను పెంచిందని వీరభద్రం అన్నారు. ఇదే సందర్భంగా పెట్టుబడిదారులకు పన్నులు తగ్గిం చి పేదలపై భారాలు మోపిందన్నారు. బీజేపీని ఓడించే శక్తులకు రాబోయే కాలంలో సీపీఐ(ఎం) మద్దతు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ఓట్ల గురించి సీట్ల గురించి కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై మార్చి 17నుండి 30వ తేదీ వరకు మూడు బస్సు జాతాల ద్వారా ప్రచార నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి జాత 17న హనుమకొండలో ప్రారంభమ వుతుందని, పార్టీ అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి పాల్గొంటారని తెలిపారు. 17న సాయంత్రం మహబూబాబాద్ లో బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. 13 జిల్లాల్లో ప్రచారం నిర్వహిస్తుందని అన్నారు. రెండోవ జాత నిర్మల్ జిల్లా నుండి ప్రారంభమై పది జిల్లాలు తిరుగుతుదని, మూడవ జాత నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నుండి ప్రారంభమై మరో 10 జిల్లాల్లో జాతా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తద్వారా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. ఈ సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు, గుని గంటి రాజన్న, శెట్టి వెంకన్న, కందునూరు శ్రీనివాస్, గాడిపల్లి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వైపే దేశ ప్రజల చూపు : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశమంతా అమలు కావాలంటే కేసీఆర్ నాయకత్వా న్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని స్టేషన్‌గన్‌పూర్ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య అన్నారు. గురువారం మండల పరిధిలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఎంజీఎన్‌ఆర్ఈజీఎస్ నిధుల నుండి రఘునాథ్‌పల్లి గ్రామంలో రూ.50 లక్షలతో, తిడుగు గ్రామంలో రూ.30లక్షలతో తిమ్మంపేట గ్రామంలో రూ.20 లక్షలతో పంచా యతీ భవనం, మండల కేంద్రంలో రూ.20 లక్షలతో పంచాయతీ భవనం, ముగ్దుమ్ తండా లో రూ.20 లక్షలతో, తమ్మడపల్లి జిలో రూ.20 లక్షలతో, హిమ్మత్ నగర్‌లో రూ.15 లక్షలతో అభివృద్ధి పను లకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. మహిళ సంఘాలకు రూ.100 కోట్లు వడ్డీ లేని రుణాలు మహిళా దినోత్సవం రోజున ఇవ్వబోతున్నామని తెలిపారు. 75 గజాలు ఇంటి స్థలం ఉంటే రూ.3 లక్షలు మహిళల పేరున ఉగాది పండుగ రోజున ఇస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఉచిత కరెంట్ ఇవ్వడం లేదని, ఒక్క తెలంగాణాలో అమలు చేస్తు న్నామన్నారు. 27న మంత్రి కేటీఆర్ షోడాషాపల్లి వస్తున్నారని, ఘన స్వాగతం పలకాలన్నారు. ఇప్పటికి కోటి గోర్లు పంపిణీ చేశామన్నారు. మిగతా వారికి కూడా త్వరగా పంపిణీ చేసామన్నారు. కేసీఆర్ దేశ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో గ్రామాలను అభవృద్ధి చేస్తున్నారన్నారు. రైతుబంధు ద్వారా రైతులకు ఏటా ఎకరానికి రూ.10000 పెట్టుబడి సాయం అందిస్తున్నారన్నారు. రూ.5లక్షల రైతుబీమా 24 గంటల ఉచిత విద్యుత్, తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. దీంతో రాష్ట్రం దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందని తెలిపారు. దళితబంధు పథకాన్ని విడుతల వారీగా నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ రాజు, వైస్ ఎంపీపీ కనకయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, పీఏసీఎస్ పసునూరి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ ఎడ్ల రాజు, సర్పంచులు వంద మల్లయ్య, బల్లెపు వెంకట నర్సింగారావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, మాదారం రజిత, చిలువేరు శివయ్య, సర్పంచ్ లక్ష్మీ స్వామి నాయక్, తాటికాయల అశోక్, ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, సర్పంచ్ గండి మల్లికాంబ రమేష్, మహిళా మండల అధ్యక్షురాలు గోలి కవిత, మార్కెట్ డైరెక్టర్ రాజకుమార్, సర్పంచ్ పొన్నాల జ్యోతి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

వైద్యుల నిర్లక్ష్యంతోనే గిరిజన బాలింత మృతి

- అనాధగా మారిన పాప...
- సంబంధిత వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలి
- గ్రామస్తులు, సర్పంచ్ గుర్రం రమా సమిరెడ్డి డిమాండ్



నవతెలంగాణ-తాడ్వాయి

వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆదివాసి గిరిజన బాలింత మతిచెందిందని గ్రామస్తులు, సర్పంచ్ గుర్రం రమా సమిరెడ్డి, కుటుంబ సభ్యులు ఆరోపించారు. గురువారం వారు తెలిపిన వివరాల ప్రకారం... ములుగు జిల్లా తాడ్వాయి మండలం బయ్యక్కపేట పరిధి నీలాలతోగు గొత్తికోయ గూడెంకు చెందిన గర్భిణి మడకం జ్యోతికి పురిటి నొప్పులు రాగా 12 రోజుల క్రితం(ఈనెల ఫిబ్రవరి 11న) ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత బాలింతకు తీవ్ర రక్తస్రావం కావడంతో వైద్య సిబ్బంది పట్టించుకోలేదు. పెద్ద ఆపరేషన్ అయిన ఆమెకు కుట్లు ఇప్పకుండా, కేసీఆర్ కిట్టు ఇవ్వకుండా. డిశ్చార్జి చేయకుండానే ఇంటికి పంపించారు. దీంతో ఆమె తీవ్ర అనారోగ్యానికి గురికాగా బంధువులు, సర్పంచ్ ఫిర్యాదు మేరకు మళ్లీ వైద్యం చేయించడానికి వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మతిచెందింది. వైద్యుల నిర్లక్ష్యానికి మృతురాలి పసిబిడ్డ అనాధగా మారింది. ఆమెకు దిక్కెవరు అని గ్రామస్తుల రోధనలు మిన్నంటాయి. సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకుని మతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. ఏది ఏమైనా ములుగు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం పెరిగిపోతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎక్కువ మంది గిరిజనులు ఉన్న ములుగు జిల్లాకు వైద్యపరంగా అధిక ప్రాధాన్యత ఇచ్చి మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.



యూరియా కోసం తప్పని తిప్పలు

నవతెలంగాణ-పెద్దవంగర

రైతులు యూరియా కోసం ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంతో పాటుగా, చిన్నవంగర ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఎదుట యూరియా కోసం రైతులు రోజంతా బారులు తీరుతున్నారు. యూరియా సప్లైలో అంతరాయం ఏర్పడడం, పలు కారణాలతో కొద్దిరోజులుగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి

సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి


వీధి కుక్కల పట్ల అప్రమత్తతకై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సీడీఎంఏ డాక్టర్ సత్యనారాయణ అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కమిషనర్‌లు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లలో వీధి కుక్కల దాడుల పట్ల చిన్న పిల్లలు, ప్రజలను అప్రమత్తం చేయడానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వీధి కుక్కలు సంచరించే ప్రాంతాల్లో జాగ్రత్తలు, రక్షణ పద్ధతులను వివరించాలన్నారు. నగరంలోని ప్రజలను అప్రమత్తం చేసే క్రమంలో కరపత్రాలను పంపిణీ చేయడం, హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయడం బ్యానర్లను ప్రదర్శించడం వంటివి చేపట్టాలన్నారు. స్టెరిలైజేషన్ కేంద్రాలకు కుక్కలను తరలించడానికి అవసరాల మేరకు వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. ఆనిమల్ బర్త్ కంట్రోల్‌లో భాగంగా మూగ జీవాల పుట్టుకను అరికట్టడానికి వాక్సినేషన్ చేయించాలని తెలిపారు. వేసవిలో కుక్కలకు సరియైన సమయానికి నీరు లభించకపోతే ఒత్తిడికి గురై ప్రజల పై దాడులకు దిగే అవకాశం ఉన్నదన్నారు. జీడబ్ల్యూఎంసీ, మున్సిపాలిటీల్లో ఎన్‌జీఓల సహకారంతో నగరంలోని ప్రధాన కూడళ్ళ వద్ద నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలన్నారు. బస్తీ దవాఖాన ఏర్పాట్లను వేగవంతం చేయాలని, స్వచ్ఛ సర్వేక్షన్ లో సూచించిన పారామీటర్స్‌పై ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారం నిర్వహణకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలో మొక్కలు పెంచాలన్నారు. డిప్యూటీ కమిషనర్ అనిసర్ రషీద్, ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డా. రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, వెటర్నరీ డాక్టర్ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ దేవస్థాన ఈఓగా వెంకట్రావ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ - జనగామ డెస్క్




స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధి చిల్పూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా నెక్కంటి వెంక ట్రావ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయానికి ఎంతో విశిష్టత కలదని అన్నారు. ఈనెల 26 నుంచి మార్చి6 వరకు జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - జనగామ డెస్క్



స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామంలో అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు ఇటీవల మరణించారు. గురువారం బాధిత కుటుంబాన్ని వైస్ ఎంపీపీ, సర్పంచ్ చల్లా ఉమాదేవి, సుధీర్‌రెడ్డి దంపతులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ మేకల మల్లేశం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు వినతుల వెల్లువ...



నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లాకు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు గురువారం విచ్చేసిన బీఆర్ఎస వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌కు వినతులు అధికమొత్తంలో సమర్పించారు. భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ కేరాఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి కాటారం సబ్ డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జయశంకర్ జిల్లా మలహర్‌రావు, కాటారం, మహదేవ పూర్, పలిమేల, మహాముత్తరం మండలాలకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధంచిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.



ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేయాలి

నవతెలంగాణ-గణపురం

గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేయాలని ఉపాధి హామీ ఉద్యోగుల జాక్ కమిటీ చైర్మన్ యస్‌కె జమీర్ పాష, అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మోరే కుమార్ స్వామి, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ జిల్లా అధ్యక్షుడు విఠల్ దుబాసి, జాక్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శ్రీనివాస్‌రావు, టెక్నికల్ అసిస్టెంట్ల సంఘం నాయకులు శ్రావణ్ కుమార్ కోరారు. గురువారం తహసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రులు కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావుకు వినతిపత్రం అందించారు. గ్రామీణాభివృద్ధి శాఖలో 20 సంవత్సరాలు నుండి పనిచేస్తున్న ఉపాధి ఉద్యోగులకు పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెక్నికల్ అసిస్టెంట్ నవ్య రాజశ్రీ, మౌనిక రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీల సమస్యల పరిష్కరించాలి

తహసిల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌కు గురువారం ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చాగంటి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షుడు కూతురు రమణ, కార్యదర్శి నడిగోటి రాములు ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందించారు. ఆర్ఎంపీలకు పారా మెడికల్ శిక్షణ ఇవ్వాలని తెలుపగా స్పందించిన కేటీఆర్ ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్ఎంపీలు వెంకన్న, కర్రు రఘుపతి, ధనంజయ, దౌడు రమేష్, శివ, అన్వర్, శంకర్, సాంబశివుడు, సంతోష్‌కుమార్, విద్యాసాగర్, సుధాకర్, శశిధర్, నగేష్, శ్రీనివాస్, అంజి, సంధ్య పాల్గొన్నారు.





కేటీఆర్ సభకు తరలిన మహిళలు

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లాలో గురువారం రాష్ట్రం మున్సిపాలిటీ మంత్రి కేటీఆర్ సభకు మహాదేవపూర్ మండలం నుండి 200మహిళా గ్రూప్ సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు సభకు తరలి వెళ్లారు. మండలంలోని మహిళా గ్రూపులకు రూ.కోటి పది లక్షలు బ్యాంకు లీకేజ్ కింద చెక్కులు మంజూరు చేశారు. అదేవిధంగా 40 లక్షల శ్రీనిధి కింద మహిళా గ్రూపులకు కేటీఆర్ చేతుల మీదగా చెక్కులు ఇచ్చారని ఎంపీపీ రాణిబాయ్, ఐకేపీ ఏపీఎం రవీందర్ తెలిపారు.



కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాస-చిట్యాల

మండలంలోని దూత్‌పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పీటీసీ గొర్రె సాగర్ గురువారం ప్రారంభించారు. అంధుల రహిత రాష్ట్రమే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సర్పంచ్ పులి వెంకటేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజగోపాల్‌రావు, నాయకులు కాట్రేవుల కుమార్, వైద్యులు మౌనిక, మహేశ్వరి, డీలర్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.



హిమ్మత్‌నగర్ గ్రామంలో....

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ తాటికాయ అశోక్ ప్రారంభించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద కంటిపరీక్షల కార్యక్రమాన్ని ఇప్పటివరకు నిర్వహించలేదన్నారు. ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, డాక్టర్ జయప్రకాష్‌గౌడ్, శరత్, రజిని, సరోజన, ముఖ్య నాయకులు , సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు , మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స.హ చట్టం ప్రకారం సమాచారం ఇవ్వాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శితో 2019 నుంచి 2022 వరకు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇండ్లపై ఎన్ని ఆన్ లైన్లో ఉన్నాయి, డిమాండ్ రిజిస్టర్ ఎన్ని నమోదు అయ్యాయి అనే అంశాలపై సమాచారం ఇప్పించాలని బాధితుడు ఇందారపు శివ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్ అధికారి నరసింహమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ.. తాడిచెర్ల గ్రామంలో నూతనంగా 2019,2020,2021,2022 ల్లో నూతనంగా నిర్మించిన ఇండ్లపై సమాచారం ఇవ్వాలని 26-9-2022న ఐదు నెలల క్రితం సమాచార హక్కు చట్టం ద్వారా కోరామన్నారు. కానీ సదరు కార్యదర్శి ఆయన చుట్టూ తిప్పుకున్నాడే తప్ప సమాచారం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శితో పూర్తి సమాచారం ఇప్పిం చాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పలువురి పరామర్శ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధి అక్కరాజు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బొంత వెంకటయ్య కుటుంబానికి గ్రామానికి చెందిన రెయిన్‌బోమ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు, యూత్ సభ్యులు కలిసి నిత్యావసర సరుకులతోపాటు 25 కిలోల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోగం అనూప్, రవి గౌడ్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలం ప్రస్తుత ఏఎస్పై పోలు చేరాలు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. గురువారం చేరాలు బాధిత కుటుంబాన్ని ఎంఆర్పీఎస్ మండల నాయకులు చేరాలు గ్రామం కేశవపురం వెళ్లి పరామర్శించారు. ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర నాయకులు లింగాల రామయ్య, నల్లభూగ ధర్మయ్య, సీనియర్ మాజీ నాయకులు లింగాల సమ్మయ్య, కోయ్యల సత్యం, జిల్లా నాయకులు తూటిచెర్ల దుర్గయ్య, మండల మాజీ అధ్యక్షులు అంబాలా దుర్గ ప్రసాద్ మండల నాయకులు రవితేజ, ఎంఎస్ఎఫ్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మహదేవపూర్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ పర్యటనకు వస్తున్నాడని మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఏబీవీపీ నాయకులను పోలీసులు గురువారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ నగర కార్యదర్శి గోగుల కృష్ణ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని,క వాటిని కప్పిపుచ్చుకోవడానికి అక్రమ అరెస్టులు చేపించడం తగదన్నారు. రూ.5 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల, జిల్లా కేంద్రానికి ప్రభుత్వ మహిళ జూనియర్, డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, నర్సింగ్ కళాశాల మంజూరు చేసిన తర్వాత భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అడుగు పెట్టాలన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాల అధ్యక్షులు తులసి రామును అరెస్టు చేశారన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

గణపురం : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద మహేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కల్వకుంట్ల కేటీఆర్ పర్యటన సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా నాయకులను ముందస్తు అరెస్టుచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖబర్దార్ కేసీఆర్ ఖబర్దార్ కేటీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. లేదంటే ప్రగతి భవనం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మధాసు మొగిలి. నాయకులు బొచ్చు రాజ్ కుమార్, నరేష్, గుర్రం కుమార్, పత్తెం శివ, బత్తిని ప్రవీణ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ ప్రభుత్వం

- కాంగ్రెస్ నియోజక ఇన్‌చార్జి ఇందిర

నవతెలంగాణ-జనగామ డెస్క్



ప్రభుత్వ ఆస్తుల్ని అంబానీ, అదానీలాంటి బడా వ్యాపార వేత్తలకు బీజేపి ప్రభుత్వం అప్పనంగా కట్టబెడుతూ, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగంపై ప్రజల దృష్టి మరల్చేందుకు చూస్తుందని దుయ్యబట్టారు. మోడీ ఆప్తులకు ప్రజా సంపదను కట్టబెట్టారని విమర్శించారు. ప్రభుత్వమొండి వైఖరిపై పార్లమెంట్లో కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ, ఖర్గే లు ప్రస్తావించినప్పటికీ సమాధానం ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం మోడీది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసీ, ఎస్బీఐలు పూర్తిగా కుప్పకూలాయని, విమానాశ్రయం, ఓడరేవు, రక్షణ, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్లు గుత్తాధిపతులకు కట్టబెట్టారని విమర్శించారు. బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పక తప్పదన్నారు. ఎల్ఐసీ, ఎస్బీఐలు సంస్థలపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడారంలో పగిడిద్దరాజు జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - తాడ్వాయి



పగిడిద్దరాజు జాతర పోస్టర్‌ను గురువారం పగిడిద్దరాజు పూజారి అర్రెం లచ్చు పటేల్, మేడారంలోని వనదేవత సన్నిధిలో సమ్మక్క పూజారి సిద్ద బోయిన స్వామి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, ఎండోమెంట్ జూనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ సిబ్బంది, పూజారుల ఆధ్వర్యంలో పగిడిద్దరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క వన దేవత అయిన భర్త పగడిద్దరాజు జాతర అర్రెం వంశీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం యాపలగడ్డలో మార్చి 1 నుంచి 3 వరకు నిర్వహిస్తున్నారని అన్నారు. సందర్శకులు జాతరకు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, డైరెక్టర్ యానాలసిద్దిరెడ్డి, పాక రాజేందర్, ఎండోమెంట్ సిబ్బంది మాదారి పుల్లయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

భూ యజమాని సర్టిఫికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధి ఒడ్డుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళలు గురువారం స్థానిక తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్‌కు హౌ సైడ్ పొజిషన్ సర్టిఫికెట్ (భూమి యజమాని సర్టిఫికెట్) ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ ఒడ్డుగూడెం లో ఇల్లు లేని పేద ఆదివాసి గిరిజనులకు ఇండ్లు ని ర్మిస్తామని తెలపడంతో, హౌ సైడ్ పొజిషన్ సర్టి ఫికెట్ ఇవ్వాలని తాసిల్దార్‌ను కోరారు. తాసిల్దార్ ముల్కూరు శ్రీనివాస్ స్పందించి నిరుపేదలైన ఆదివాసి గిరిజనులకు వెంటనే భూమి యజమాని సర్టిఫికెట్లను ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు చేల శాంత, 20 మంది ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు ప్రకటించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీసీబంధు వెంటనే ప్రకటించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సబ్బండ వర్గాలు సకల జనుల సమ్మె చేశారన్నారు. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేసిన బీసీ బిడ్డలు విశ్వబ్రాహ్మణ శ్రీకాంత్ చారి, కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ చాలామంది ప్రాణ త్యాగాలు చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆలోచన గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండోసారి ముఖ్యమంత్రి సీటు ప్రజలు అప్పగించారన్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా 56శాతంగా ఉందని, నిరుద్యోగ విద్యార్థులు తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారన్నారు. నేటికీ ఏ ఒక్కరికి న్యాయం చేయలేదని చెప్పారు. బీసీ పదకొండు కులాల ఫెడరేషన్లకు ప్రతి ఫెడరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయించాలని కోరారు. ఫెడరేషన్‌కు పాలకమండలి చైర్మన్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎంబీసీ,బీసీ కులాలకు రూ.2000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెండో విడత గొర్ల పంపిణీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. రజక, నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి విస్మరించారని అన్నారు. ప్రగతి భవన్ సాక్షిగా ముఖ్యమంత్రి 30,000 మోడ్రన్ సెలూన్ మంజూరు చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఒక్క షాపు కూడా మంజూరు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న ప్రతి బీసీ కు టుంబానికి రూ.10 లక్షలు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు.

బీజేపీది దాటవేసే ధోరణి : జంగా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పెరుగుతున్న ధరలు ఒక వైపు, అత్యధిక నిరుద్యోగం మరో వైపు, పాలనా వైఫల్యాల గురించి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రభుత్వం చేస్తున్న ఎజెండాకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రతి పక్ష పార్టీ కాంగ్రెస్‌కు సమాధానం చెప్పాల్సిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో సమాధానం చెప్పకుండా దాట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పార్లమెంట్‌లో మోడీ ఎందుకు సమాధానం చెప్పడం లేదో ప్రజలు గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో పూర్తి మెజార్టీ ఉన్న ప్రభుత్వం జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసేందుకు ఎందుకు భయపడుతుందన్నారు. మోడీ తన స్నేహితులకు ఖజానాను దోచి పెడుతున్నారని, దేశ ఆస్తులపై కొంత మంది గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని ఆరోపించారు.

కొండా లక్ష్మన్ బాపూజీ అవార్డుకు ధరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని చేనేత కళాకారుల నుండి కొండా లక్ష్మన్ బాపూజీ రాష్ట్ర అవార్డు కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని చేనేత, జౌళి శాఖ జిల్లా సహాకసంచాలకులు చౌడేశ్వరి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వృత్తిలో నైపుణ్యం, ప్రత్యేకతల ఆధారంగా అవార్డు గ్రహీతలకు రూ.25 వేల నగదు, శాలువా, మెమెంటోతో మెరిట్ ధృవీకరణ పత్రంతో సత్కరిస్తారని పేర్కొన్నారు. 30 సంవత్సరాల వయసు కలిగి, చేనేత రంగంలో 10 సంవత్సరాల అనుభం ఉన్న చేనేత కార్మికులు ఏప్రిల్ 15 లోపు తమ ధరఖాస్తులను జిల్లా కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో అందించాలని ఆమె కోరారు.

ట్రాన్స్ జెండర్స్ ఉపాదికి రుణాలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉపాధిని కల్పించేందుకు రుణాలు ఇస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్ జెండర్ ఐ.డి.కార్డు, ట్రాన్స్ జెండర్ జాతీయ పోర్టల్‌లో నమోదు అయి ఉండాలి, వయసు ధృవీకరణ పత్రం, గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరాదాయం లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షలకు మించుకూడదని, ఆధార్ కార్డ కలిగి ఉండాలని, రాష్ట్ర నివాసులై ఉండాలని, చదువుకున్న వారైతే అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం జత చేయాలని ఆమె సూచించారు.



సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మచ్చాపూర్ గ్రామ సర్పంచ్ రేగురి రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మచ్చాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. డాక్టర్ సుకుమార్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం సజావుగా సాగుతోందన్నారు. కంటి వెలుగు ద్వారా అవసరమైన వారికి కంటి ఆపరేషన్ చేయడంతోపాటు ఉచితంగా కళ్ళ అద్దాలు, మందులను ఉచితంగా అందిస్తున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జిల్లా ఇన్‌చార్జి, ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నాలుగు రోజులపాటు కంటి పరీక్షలు చేస్తారన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు వంగరి ప్రభాకర్,నాలుగో వార్డ్ మెంబర్ లెంకల రమేష్, పంచాయతీ కార్యదర్శి స్వాతి, పృథ్వీరాజ్ ఉట్ల, ఉపసర్పంచ్ చంద్రమౌళి, ఏఎన్ఎం వెంకట నరసమ్మ, ఎం సుమలత, అల్వాల కనకయ్య, నరసయ్య, చెన్నూరి శివకృష్ణ, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాద వశాత్తు కాలు జారి కిందపడి గీత కార్మికుడు మృతిచెందిన సంఘటన షామీర్‌పేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. షామీర్‌పేటకు చెందిన మేడపు రాజు గౌడ్ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా కిందపడగా గమనించిన తోటి గీత కార్మికులు జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతిచెందాడు. కాగా కల్లు గీత కార్మిక సంఘం నాయకులు, జనగామ జిల్లా కార్మిదర్శి బాల్నె వెంకట మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, కె పరసురాములు, బుర్ర అంజనేయులు, మండల నాయులు బండి గారి శివరాజు, మార్క సిద్దులు, గొల్లపల్లి బాలయ్య, మార్క సత్యనారాయణ, శివకుమార్, బైరగోని వెంకటేశ్ తదితరులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు.



జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట బెగుళూరు గ్రామాలలో గురువారం 3,471 గొర్రెలకు, 638 మేకలకు నట్టల నివారణమందు పంపిణీ చేసినట్టు డాక్టర్ మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపల్లికోట ఉపసర్పంచ్ భట్టి శ్రీశైలం, వార్డ్ మెంబర్ సతీష్, గొర్రెల మేకల యజమానులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పట్ల కులవివక్ష తగదు : బీఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

బహుజన వర్గాలకు చెందిన ఎమ్మెల్యే పై కులవివక్ష తగదని, బీఎస్పీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, జయశంకర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్ అన్నారు. గురువారం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుమేరకు మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్య కారణాల వల్ల మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.సాయన్న మరణించారని, వారి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపకుండా అవమానించడం దొర అహకారానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సాయన్న పేద బహుజన వర్గాలకు చెందిన వ్యక్తి కాబట్టే కులవివక్షతో అవమాణించారని అన్నారు. గతంలో మరణించిన ఉన్నత వర్గాలకు చెందిన సినిమా వాళ్ల , రాజకీయ నాయకుల అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిపి, ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందించిన సాయన్న అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించకపోవడం బాధాకరమన్నారు.

అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుమార్ మృతి

- కన్నీటిపర్యంతమైన ఎమ్మెల్యే సీతక్క
- పలువురి ఘన నివాళి

నవతెలంగాణ - ములుగు







ములుగు గడ్డమీద ప్రజానాయకుడిగా పేరుగాంచిన నల్లెల్ల కుమార్ ఇకలేరు అనే విషయాన్ని జిల్లా ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. నాలుగు దశాబ్దాలుగా ములుగు కేంద్రంలో రాజకీయంగా, ప్రజా సంఘాలతో మమేకమవుతూ ఆటో, జీపు కార్మికులకు అండదండగా ఉంటూ ఏలిన రాజకీయ ఉద్దండుడు నల్లెల్ల కుమారస్వామి అనారోగ్యంతో గురువారం ఉదయం మృతిచెందారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న నల్లెల్ల ఏడాదికాలంగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో ములుగు పట్టణంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఆయనకు భార్య విజయకుమారితోపాటు కొడుకు భరత్ కూతురు చైతన్య ఉన్నారు. కాగా ములుగు ఎమ్మెల్యే సీతక్క నల్లెల్ల కుమారస్వామి మృతదేహంపై పడి రోదించారు. ఆయన లేరనే విషయాన్ని గుర్తుచేసుకోలేమని ఆవేదన వ్యక్తం చేశారు. సీతక్క అనుచరునిగా వ్యవహరిస్తున్న నల్లెల్ల కుమార్ మృతితో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విషాదంలో మునిగిపోయారు. జన వనరుల శాఖ చైర్మన్ వి ప్రకాష్, ఎమ్మెల్యే పెద్ది, కాంగ్రెస్ లీడర్ గండ్ర సత్యనారాయణ, వేం నరేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, రామిల్ల రాజేందర్ కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు, మహబూబాబాద్ లీడర్ వేం నరేందర్ తదితరులు కుమారస్వామికి నివాళులర్పించారు.అనంతరం కుమార్ కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ములుగులో నిర్వహించిన అంతిమయాత్రలో పలువురు లీడర్లు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తో అనుబంధం..

1981లో ఏబీవీపీ అధ్యక్షునిగా విద్యార్థి దశ నుంచి లీడంగా పనిచేసిన నల్లెల్ల కుమారస్వామి 1986లో టీడీపీలో చేరారు. మాజీ మంత్రి చందూలాల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1988లో సర్పంచ్ గా పోటీచేసి ఓడిపోయారు. తదనంతరం 1995లో మళ్లీ సర్పంచ్‌గా పోటీచేసి గెలిచిన కుమారస్వామి 1995 నుంచి 2000వరకు ములుగు సర్పంచ్‌గా పనిచేశారు. 2001లో బీఆర్ఎస్‌లో చేరి ఎంపీపీగా గెలిచి 2006వరకు పనిచేశారు. కేసీఆర్ ములుగు పర్యటన సందర్భంగా స్థానికంగా జరిగిన బహిరంగ సభలో కీలకంగా వ్యవహరించి సభ సక్సెస్‌కు కృషిచేశారు. అప్పటి నుంచి ఇప్పటికీ ములుగు అంటే బీఆర్ఎస్ నేతలతో కూడా నల్లెల్ల కుమార్ బాగున్నాడా అని సీఎం కేసీఆర్ గుర్తుచేస్తారంటే అతిశయోక్తిలేదు. ఆ తరువాత 2006లో కుమారస్వామి భార్య విజయ కుమారి ములుగు సర్పంచ్‌గా గెలిచి 2011దాకా పనిచేశారు. నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నల్లెల్ల 2015 నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం జిల్లా డీసీసీ అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. 2016లో జిల్లాల పునర్విభజనలో భాగంగా ములుగుకు అవకాశం కల్పించకపోవడంతో ముందుండి ములుగు జిల్లా ఉద్యమాన్ని నిర్వహించగా 2019లో జిల్లాను ప్రకటించారు. అలాగే హాత్ సేహాత్ జోడో యాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఈనెల 7న ములుగులో కార్నర్ మీటింగ్ అనంతరం స్వయంగా నల్లెల్ల ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించారు.

సకాలంలో పన్నులు చెల్లించండి : ఆర్డీఎంఏ



నవతెలంగాణ-వరంగల్

నగర ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికితో తోడ్పడాలని రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిషాహిద్‌మసూద్ అన్నారు. గురువారం జీడబ్ల్యుఎంసీ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పన్నులు చె ల్లించడానికి మార్చి 31 తుది గడువు అని గడువులోగా పన్నులు చెల్లిస్తే అపరాధ రుసుము భారం ఉండదనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యు ఆఫీసర్ షేహజాది బేగం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





26న సైనిక్ స్కూల్ ప్రవేశపరీక్ష

నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర స్థాయిలో ప్రతి ష్టాత్మకంగా నిర్వహించే కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర సైనిక సీబీఎస్‌ఈ పాఠశాలలో మిలటరీ కోచింగ్‌తో కూడిన ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోర్సులో ప్రవేశాలకు 2023-24 ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 26న ఆదివారం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని జిల్లా సమన్వయ అధికారిని డి.ఉమామహేశ్వరి పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలని, అభ్యర్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తు, మాస్కు ధరించి హాజరు కావాలన్నారు.

గట్లకనిపర్తిలో శిలాఫలకం ధ్వంసం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తిలోని రేణుక ఎల్లమ్మ దేవస్థానం సమీపంలోని పంట పొలాలకు వెళ్లడానికి సీడీఎఫ్ నిధులతో చేపడుతున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామరైతులు పంట పొలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నక్రమంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని రైతులు, సర్పంచ్ సాంబయ్యలు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందించి సీడీఎఫ్ నిధుల నుండి రూ.10 లక్షలు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం మంజూరు చేశారు. గ్రావెల్ రోడ్డు పనులకు ఈనెల 1న శిలాఫలకాన్ని గండ్ర దంపతులు ఆవిష్కరించారు. ప్రతిరోజు మాదిరిగానే గీత కార్మికులు వారి జీవనోపాధి కోసం తాటి వనానికి వెళ్తుండగా శిలాఫలకం ధ్వంసమై కనిపించడంతో ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్‌కు సమాచారం అందించారు.

దీంతో సర్పంచ్ సాంబయ్య, ఉపసర్పంచ్ సురేష్, ఎంపిటిసి బత్తిని రజిని సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్, వార్డు సభ్యులు కరుణాకర్, సురేష్, కిరణ్, అశోక్, గ్రామస్తులు సంపత్, పోషాలు, రవీందర్, ఆనందం, సురేష్ చేరుకొని ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలించారు. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఫిర్యాదు చేశారు. గండ్ర దంపతులు ఆవిష్కరించిన శిలాఫలకాన్ని ప్రతిపక్ష పార్టీ నాయకుల ధ్వంసం చేశారా ? గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారా అనే చర్చ ప్రజల్లో కొనసాగుతుంది.

రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడ ఆర్‌డిఎఫ్ అకాడమీలో గురువారం జరిగిన సీనియర్ ఇంటర్ ఆర్చరీ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 45 మంది క్రీడకారులు పాల్గొనగా ఆర్డీఎఫ్ అకాడమీ నుండి 13 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ తెలిపారు. ఎంపికైన ఈ క్రీడకారులు ఈ నెల 26న హైదరాబాదు, కొల్లూరులో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. రికర్వ్ విభాగంలో బాలురు కె అచ్యుత్, బి.నాగరాజు, షకీల్, ఎ.వెంకటేష్, బి.భరత్ బాలికల విభాగంలో ఎన్.లావణ్య, ఎం.శారద, పి.విజయలక్ష్మి, ఎం.స్ఫూర్తి, ఎం.అక్షయలు ఎంపికయ్యారు. కాగా ఇండియన్‌రౌండ్ విభాగంలో బాలురు పి.వినయ్, కె.కార్తీ, బాలికల విభాగంలో ఎస్.అక్షయలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, కోచ్ ప్రబీర్‌దాస్, ఎఒ ఏకాంబ్రం, వైస్ ప్రిన్సిపాల్ రాజు, రమేశ్, బిక్షపతి, మూర్తి, సునీతా, శ్రీలత, మౌనికలు వారిని అభినందించారు.

బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు గురువారం టిఆర్ఎస్ శ్రేణులు భారీగా వాహనాలలో తరలివెళ్లారు. జన సమీకరణ కోసం ముందస్తుగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్, బిఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్రజ్యోతి మండల స్థాయిలో సన్నాహక సమావేశాలు నిర్వహించడం మరుసటి రోజు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి గ్రామాల వారిగా సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేపట్టారు. డీసీఎంలో ప్రజలను భారీగా బహిరంగ సభకు తరలించారు. శాయంపేటలో సర్పంచ్ కందగట్ల రవి జెండాఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. మండల పరిధిలోని గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు ర్యాలీలను ప్రారంభించారు.

ప్రజాగోస-బీజేపీ భరోసా

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండలం నీరుకుల్ల గ్రామంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా గోస-బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పెసర విజయచందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన,ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014-18 ఇచ్చిన హామీలైన రైతు రుణమాఫీ, నిరుద్యోగ భతి, నీళ్ల నిధులు నియామకాలపై ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, మండల ఉపాధ్యక్షులు గట్టు వేణు, బయ్య పైడి, కమలాకర్ రావు నీరుకుళ్ళ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా అనాథ ఆశ్రమానికి చేయూత



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి స్థాపించిన ఏకశిలా చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతుంది.అందులో భాగంగాగురువారం శివనగర్ ఏకశిల డిజి స్కూల్ డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని మదర్‌థెరిసా ఆశ్రమానికి పది కుర్చీలు, పండ్లు, టవల్స్ 20 కేజీల గోధుమపిండి అందజేశారు. ఈసందర్భంగా బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ వికలాంగులను, అనాథలను చిన్నచూపు చూడవద్దన్నారు. వారికి తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తే వారిలో దాగిన నైపుణ్యాన్ని బయటకు తీయవచ్చునన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

తుంగబంధం, మాట విరారం కాలువలలో మొసలి సంచరిస్తుందని రైలులు అప్రమత్తంగాఉండాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. పాకాల ఆయకట్టు రైతులు, వ్యవసాయ పనులు చేసేవారు, నిత్యం కాలువలపై తిరుగుతున్న రైతులు, కూలీలు, పనులు చేసేవారు, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుంగబంధం,మాటువిరారం కాలువల నుండి వృథాగా వెళ్తున్న నీటికి అడ్డుకట్ట వేస్తున్న క్రమంలో మొస లి కాలువ ఒడ్డున సేదతీరుతూ కనిపించినట్లు స్థానిక రైతులు మధుకర్, రాజు, మెరుగు రాజులు ఎంపీపీకి తెలపడంతో వెంటనే స్పందించి పాకల ఆయకట్టు రైతులను జాగ్రత్తలు తీసుకొని పనులు చేసుకోవాలని ఎంపీపీ సూచించారు.

మానవత్వాన్ని చాటిన ఎస్సై



నవతెలంగాణ-కాజీపేట

రోడ్డు ప్రమాదంలో గాయాలైన వృద్ధుడిని మడికొండ ఎస్సై నరసింహారావు మానవత్వంతో చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మడికొండ చౌరస్తా అయోధ్యపురం రోడ్డు పోస్టాఫీస్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న వృద్ధుడిని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి తలగడంతో ఇద్దరు కిందపడి పోవడంతోగాయాలయ్యాయి.విధినిర్వహణలో అటుగా వెళుతున్న ఎస్సై గాయాలపాలైన ఇద్దరిని ఆటోలో చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మానవతా దృక్పథంతో స్పందించి గాయాలైన వారిని ఆసుపత్రికి తరలించిన ఎస్సైని స్థానిక ప్రజలు అభినందించారు.

పవన్‌పై దాడివెనుక ఉన్నవారిని కఠినంగా శిక్షించాలి



- కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- అపోలో ఆసుపత్రిలో యూత్ నేతకు పరామర్శ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్ కార్యకర్తల దాడిలో గాయాలపాలై సికింద్రాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు తోట పవన్‌ను గురువారం తెలంగాణ కాంగ్రెస్ శాసనసభక్ష నేత మల్లు భట్టి విక్రమార్క, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసానారెడ్డిలు పరామర్శించారు. అపోలో ఆసుపత్రి వైద్యులను అడిగి పవన్ ఆరోగ్య పరిస్థితిల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న పవన్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతీ రాజకీయ పార్టీ స్వేచ్ఛగా ప్రచారం చేసుకోవడానికి హక్కు ఉన్న ఈ దేశంలో అరాచకానికి పాల్పడి రాక్షసంగా యూత్ కాంగ్రెస్ నాయకుడి పై టీఆర్ఎస్ కార్యకర్తలు చేసిన దాడిని ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాల్సిందేనన్నారు. పవన్‌పై జరిగిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఈ దాడి వెనుక ఎంతటి పెద్దవారు ఉన్నా చట్టాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ను డిమాండ్ చేశారు. ప్రజల మాన, ధన, ప్రాణాలను కాపాడడానికే ప్రభుత్వాలు ఉన్నాయన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఇలాంటి దాడులు జరిగినప్పుడు ప్రభుత్వం వైఫల్యం చెందితే ప్రజలు తిరగబడతారని అది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హితవు పలికారు. ఈ ఘటనలో ప్రభుత్వము పోలీసులు పారదర్శకంగా వ్యవహరించి తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆయన వెంట యువజన కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తిక్, బొల్లంపవన్, అరుణ్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

దళితబంధు యూనిట్ల ఫలితాలు యాప్‌లో నమోదు చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బీ.గోపి



నవతెలంగాణ-వరంగల్

దళిత బంధు ద్వారా మొదటి విడతలో గ్రౌండింగ్ అయిన యూనిట్లను, క్షేత్ర స్థాయిలో వాటి తీరుతెన్నుల వివరాలను నమోదు చేసేందుకే తెలంగాణ దళిత బంధు యాప్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని ఈయాప్‌లో అన్ని వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. మొదటి విడతలో దళితబంధు ద్వారా గ్రౌండింగ్ అయిన యూనిట్లపై క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు సరిగా ఉపయోగించుకుంటున్నారా? లేదా ? అనే విషయంపై గురువారం వివిధ మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లతో జిల్లా కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఆర్థికచేయూతే లక్ష్యంగా దళిత బంధు ప్రారంభించిందని దీని ద్వారా జిల్లాలో 303 యూనిట్లు గ్రౌండ్ చేశామన్నారు. గ్రౌండింగ్ అయిన యూనిట్లు దళిత కుటుంబాలు ఎలా ఉపయోగించుకుంటున్నాయో సంబంధిత మండల అభివృద్ధి అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదికలు అందించినట్లు చెప్పారు. దళితబంధు యాప్‌లో దళిత బంధు గ్రౌండింగ్ అయిన యూనిట్ల వివరాలను నమోదు చేసేందుకు సంబంధిత ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్స్‌కు లాగిన్‌ఐడి, పాస్‌వర్డ్ ఇవ్వడం జరిగిందని... పంచాయతీ సెక్రటరీలు కూడా దళిత బంధు గ్రౌండింగ్ అయిన యూనిట్ల వివరాలను, ఫోటోలు,వీడియోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో జరుగుతుందని మన జిల్లాలో కూడా నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

రెండోవిడత దళిత బంధు లబ్దిదారులు అప్లికేషన్స్ మీసేవ ద్వారా అప్లై చేయడానికి అవకాశం కల్పించిందని చెప్పా రు. అలాగే గ్రౌండ్ అయిన యూనిట్ల వివరాల రికార్డులను లబ్దిదారులు సరిగా రాస్తున్నారా లేదా, రికార్డుల ద్వారానే ఎంతవరకు యూనిట్ లబ్ధి పొందారు అనే విషయాన్ని గమనించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అశ్విని తానాజీ వాకాడే, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేష్ కుమార్, డిఆర్‌డీవో పిడి సంపత్ రావు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండా నీడలోనే నీరుపేదలకు న్యాయం : సీపీఐ



నవతెలంగాణ-శాయంపేట

ఎర్రజెండా నీడలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 633 లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని 50రోజులు గడిచినసందర్భాన్ని పురస్కరించుకొని గురువారం అర్ధ సెం చరీ ఉత్సవాలను నిర్వహించుకు న్నారు. నిరుపేదలు గుడిసెలను అందంగా అలంకరించుకొని వంటవార్పు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎర్రజెండాల ఆధ్వర్యంలోఎక్కడ భూపోరాటం జరుగుతుందో అక్కడనిరుపేదలైన అర్హులకు ఇండ్లు వచ్చేవరకు వామపక్షాలు పోరాటం చేసి, నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎర్ర జెండాబాటలో నడుస్తూ, క్రమశిక్షణతో పోరాటం చేస్తే తప్పకుండా విజయంవర్తిస్తుందని గుడిసె వాసులకు ధైర్యం చెప్పారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా న్యాయం జరిగే వరకు కలిసి కట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు అనుకారి అశోక్, బత్తిని సదానందం, మారపల్లి క్రాంతి కుమార్, రాజేందర్, గుడిసె వాసులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని ఆత్మహత్యా యత్నానికి కారకులను శిక్షించాలని ధర్నా



నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ శాలలో అనస్థీషియా మొదటి సంవత్సరం పిజీ విద్యార్థిని వేధించి ఆత్మహత్యా యత్నం చేసుకునేలా చేసిన వైద్యుడు సైఫ్ డాక్టర్ డిగ్రీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కళాశాల వద్ద పెద్దఎత్తున నిరసనను చేపట్టారు. గేటుముందు ధర్నా చేపట్టిన ఏబీవీపీ కార్యకర్తలను సిఐ మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, ఏబీవీపీ కార్యకర్తలకు పెను గులాటలు చోటుచేసుకున్నాయి. ఆందోళన చేపడుతున్న ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా లాక్కెళ్ళి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు నిఖిల్ మాట్లాడుతూ కేఎంసీలో చదువుతూ ఎంజీఎంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పీజీ విద్యార్థిని ప్రీతి ఆత్మహత్య ప్రయత్నానికి సీనియర్ విద్యార్థి సైఫ్ కారణమన్నారు. తల్లిదండ్రులు నెలరోజుల క్రితమే కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లే వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించి ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లిందని ఇలాంటి సంఘటనలు సైఫ్ లాంటి వ్యక్తులు రాష్ట్రంలో కోకోల్లలుగా ఉన్నారని, ఆడవాళ్లకు వేధింపులు రాకుండా ప్రీతి లాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండాలంటే సైఫ్ ను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ హర్షవర్ధన్ వరంగల్ మహా నగర కార్యదర్శి సుజిత్ నాయిం, నగర జోన్సల ఇన్చార్జి మనోజ్ ఎల్బీ జోనల్ ఇన్చార్జి సిద్దు, భరత్, శ్రావణ, సాకేత్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలలుగా పిల్లర్లకే పరిమితమైన మనఊరు-మనబడి పనులు

గోపనపల్లిలో ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్డి సౌకర్యం లేక విద్యార్థినీల ఇబ్బందులు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న మనఊరు-మనబడి కార్యక్రమం నత్తనడకన సాగుతుండడంతో మూడు నెలలుగా విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గోపనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మన ఊరు-మనబడి కార్యక్రమంలో పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులు కల్పనలో భాగంగా ప్రభుత్వం మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కానీ క్షేత్రస్థాయిలో అమలు చేసే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో పనులు పిల్లర్లకే పరిమితమై వెక్కిరిస్తున్నాయి. గతంలో ఉన్న వాటిని కూల్చివేయడంలో చూపిన శ్రద్ధ క్షేత్రస్థాయిలో పనుల నిర్వహణలో అధికారులు, ఎస్ఎంసీ కమిటీ, ప్రజా ప్రతినిధులు చూపించక పోవడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నరీతిలో పనులు నిలిచిపోయాయి. దీంతో విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా నిర్మాణ పనులకు ఉపయోగించే బండరాళ్లు, ఇసుక తదితర సామాగ్రి పాఠశాల ఆవరణలోనే ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని పనులు వెంటనే పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పిల్లలకు ప్రయోగశాలగా అంగన్‌వాడీ కేంద్రం : డీడబ్ల్యుఓ



నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలోని నాలుగో అంగన్వాడి సెంటర్ చూడముచ్చటగా పిల్లలకు ఆహ్లాదకరంగా ఉందని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ సబిత అన్నారు. గురువారం నడికుడ మండలంలోని నాలుగో అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ఉపయోగపడే విధంగా గోడలకు బొమ్మలు వేయడం వారికి విషయ పరిజ్ఞానం కోసం కూరగాయలు, పండ్లు, జంతువులు, ఇతరత్రా బొమ్మలు వేయడంతో అంగన్వాడి సెంటర్ కు కొత్త కళ వచ్చిందని, దాని వలన పిల్లల కూడా నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలు సంబంచిన బుక్స్ కొనడం వాటి వలన పిల్లలకు పఠాణ శక్తి కి ఉపయోగపడుతుందని, విద్యార్థులకు టెలివిజన్ లాంటి పరికరాలను అమర్చి మంచినీటి వసతి కల్పించినందుకు అంగన్వాడి సెంటర్ ను మాడ్రన్ అంగన్వాడి సెంటర్ గా ఉందని అభినందించారు. అంగన్వాడి సెంటర్కు ఎస్బిఐ జిల్లా యజమాన్యం ఎస్బిఐ పరకాల వారు చేసిన సహకారానికి వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఊర రవీందర్రావు, సిడిపిఓ భాగ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ అనిత పిల్లలు తల్లులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరించిన చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ కుల వివక్ష పోరాట సమితి (కెవిపిఎస్)జిల్లా కమిటీ కేవీపీఎస్ డైరీని ఆవిష్కరించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ డైరీలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయిపూలే, బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల జీవిత ముఖ్యమైన విశేషాలు, ఎస్సీ ఎస్టీల హక్కులు, సమాచార హక్కు చట్టం, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర, జాతీయ కమిషన్ పూర్తి వివరాలతో పాటు రాష్ట్రం, దేశం సమాచారం ఉందన్నారు. ఎస్సీ,ఎస్టీల కేసుల వివరాలు చట్టాలు, ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు వీటన్నింటినీ క్రోడీకరించి హక్కుల్ని తెలియజేసే విధంగా ఈ డైరీని ముద్రించడం కేవీపీఎస్ సామాజిక దృక్పథానికి నిదర్శనమన్నారు. అన్నివర్గాల ప్రజలు ఈ డైరీ ద్వారా చట్టాల గురించి అవగాహన కలిగి. కెవిపిఎస్ చేసే పోరాటాల్లో భాగస్వాములై. కుల,మత అంతరాలు లేని సమసమాజ స్థాపనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి సాంబయ్య, మంద సంపత్, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు అర్షం రాంకీ, కంచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'పండుగల సందడి' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-కాజీపేట

విశ్వకళాభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కాజీపేటలోని అక్షరాహై స్కూల్లో కాయిత సారంగపాణి రచించిన 'పండుగలు సందడి' పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, డాక్టర్ వైనాగయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండుగలసందడి తెలుగు సాహిత్యంలో స్థిర స్థాయిలో నిలిచిపోతుంది. పండుగల విశిష్టత పద్యకావ్యంలో రావడం సముచితంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ జయ వీర్రాజు, విశ్వ కళాభారతి వ్యవస్థాపక అధ్యక్షులు కామారపు సురేష్, శనిగారపు రాజు, మోహన్, బీసీ సంఘాల నాయకులు మేకల కేదారియాదవ్, సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నవీన్‌రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల చరిత్ర తెలుసుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని,ఉండాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల రవి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం 25వ తేదీన సాయంత్రం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర నృత్య రూపక ప్రదర్శన ప్రదర్శించబడుతుందని తెలిపారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ ఆధ్వర్యంలో సంఘం శరణం గచ్చామి, ప్రజా సంఘాల వేదిక సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ నృత్య రూపక ప్రదర్శను సామాజిక సంఘాలు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులు, అభ్యుదయవాదులు, స్థానిక ప్రజానీకం, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు నెంబర్‌లో 9490021004 సంప్రదించగలరని వారు కోరారు.

ప్రతీ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం

టీఆర్ఎస్ జెడ్పీ ఫోర్ లీడర్ పెద్ది స్వప్న



నవతెలంగాణ-నల్లబెల్లి



నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో 100శాతం సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని గుండ్లపహాడ్‌లో గురువారం నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సీసీరోడ్ల గ్రామంగా తీర్చిదిద్దామని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లెలలో వెలుగులు నిండుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, సర్పంచ్ కట్టయ్య, గ్రామ అధ్యక్షుడు బైరుపాక సుధాకర్, ఎంపీటీసీ లక్ష్మీ సౌమ్య, మండల నాయకులు, కార్యకర్తలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర క్యాలండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాజీపేట

హైదరాబాద్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం లో ఎన్‌హెచ్ఎం రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామా రాజేష్‌ఖన్నా ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ శ్వేతా మొహంతి చేతుల మీదుగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ క్యాలెండర్ గురువారం ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవనబోయిన బాపుయాదవ్, ఎస్.వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు పండరి, సామ్‌బిన్‌అలీ,లక్ష్మిరామకృష్ణ, కలమ్మ వెంకటలక్ష్మిరమేష్‌లు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో రైతన్న మెదులుకుంటున్న ధరణి సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు భూక్య మురళి డిమాండ్ చేశారు. టి పి సి సి రేవంత్ రెడ్డి డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ హత్ సే హాత్ జూడో యాత్రలి ప్రారంభించారు తొలి రోజు గురువారం మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామం నుండి ప్రారంభమై ముడుపుగల్ గ్రామం నుండి భజన తండా గ్రామంలో ముగిసింది మురళి నాయక్ మాట్లాడారు ధరణి సమస్యల మూలంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు ధరణి సమస్యల పరిష్కారం కాకపోవడంతో రైతుబంధు రావడంలేదని పంటలు అమ్ముకోవడానికి ఇబ్బంది జరుగుతుందని రాయితీలు అందడం లేదని అన్నారు ఎన్నికల ముందు టిఆర్ఎస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సీపీఐ నాయకులు రమేష్ త్యాగం మరువలేనిది

నవతెలంగాణ-గార్ల



బడుగు,బలహీన వర్గాల ప్రజల సమస్యలపై సిపిఐ అధ్వర్యంలో చేపట్టిన అనేక ఉద్యమాల్లో ముంగి రమేష్ చేసిన సేవలు మరవలే నివని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మద్దివంచలో సిపిఐ నాయకులు ముంగిరమేష్ 7వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహిం రమేష్ స్మారక స్థూపం వద్ద పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రమేష్, జనార్ధన్, వెంకటేష్ , పుల్లయ్య, పురుశోత్తం, దాదేమి య్యా, ఉదయ్, అశోక్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకుఅండగా ఉంటాం : హుస్సేన్

నవతెలంగాణ-గూడూరు



గిరిజనులకు అండగా ఉంటాం ధైర్య పడకండి అని దొర వారి తిమ్మాపూర్ గిరిజనులకు బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోత్ హుస్సేన్ నాయక్ భరోసా కల్పించారు గూడూరు మండలంలోని మట్టేవాడ గ్రామపంచాయతీ అత్యంత మారుమూల ఏజెన్సీ ప్రాంతమైనదొరవారి తిమ్మపూర్ గ్రామనీ బిజెపి భరోసా పర్యటన బుధవారం నిర్వహించింది ఏజెన్సీ గ్రామాన్ని గతకొన్ని నెలలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాన్ని ఖాళీ చేయించుట కొరకు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో దొరవారితిమ్మపూర్ గోస బీజేపీ భరోసా పర్యటన నిర్వహించింది. అక్కడి గిరిజన ప్రజల సమస్యలను తెలుసుకున్న బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి నిజంగా ప్రజలపట్ల చిత్తశుద్ధిఉంటే దొరవారితిమ్మాపూర్ గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలనివెంటనే బీటీరోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా ఉపధ్యక్షుడు మేరెడీ సురేందర్, మచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు చూంచ బాలయ్య,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు ,మెరుగు మల్లయ్య, మర్రిమిట్ట బిజెపి భావుసింగ్, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ఇనుగుర్తి మండలం కో మటిపల్లి గ్రామంలో యూత్ సభ్యులకు కబడ్డీ క్రీడలో రాణించడానికి సహాయ సహకారాలు అందిస్తూ వారికి టిషర్టులను సర్పంచ్ నీలం యాకయ్య తనస్వంత ఖర్చులతో క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలం యాకయ్య మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడలు వారిలో శరీర దారుఢ్యం, ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ఉల్లాసంతో పాటు కృషి పట్టుదల పెంపొందించేలా చేయూతనిస్తాయని వారికి అందరి సహాయ సహకారాలు అందిస్తే ఉన్నత స్థితిలో ఉండేవిధంగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ గడ్డం యాకమూర్తి, ఉపసర్పంచ్ కర్పూరపు ముత్తమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ దొండ శీను, ఇనుగుర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లం యాకయ్య, యాదవ సంఘం అధ్యక్షులు గోసుల నాగయ్య,వార్డు సభ్యులు నీలం వెంకన్న, గ్రామ పెద్దలు చిర్రగాని సారయ్య,జల్లె శ్రీను, ఇసంపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో విచారణ

నవతెలంగాణ-గూడూరు



గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దారుపై నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బానోతు రామన్ననాయక్ కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశానుసారం విచారణ అధికారిగా ఆర్డీవో కొమురయ్య గురువారం విచారణ చేపట్టారు.

నేడు మానుకోటలో అథ్లెటిక్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ ఎన్నికలను ఈనెల 24న ఉదయం 10:30 గంటలకు ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు యువజన క్రీడల అధికారి అనిల్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అథలిక్ అసోసియేషన్ ఆదేశానుసారం వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా క్రీడామండల పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం కోసం ఈ ఎన్నికల నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి ఒకఅబ్జర్వర్ వరంగల్ నుంచి కూడా మరొక అబ్జర్వ్ హాజరవుతారని తెలిపారు. ఈ ఎన్నికలలో సీనియర్ క్రీడాకారులు ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు అథ్లెటిక్ శిక్షణ ఇచ్చే శిక్షకులు ప్రైవేటు హాస్టల్ లో విధులు నిర్వహించే వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు.

డీసీసీ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-గూడూరు



డిసిసి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులకు నోడల్ అధికారి రజిత అన్నారు. గూడూరు మండల కేంద్రంలో డిసిసి బ్యాంక్ గూడూరు శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు బ్యాంకు మేనేజర్ జి చైతన్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నోడల్ ఆఫీసర్ రజిత మాట్లాడుతూ డిసిసి బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకుంటూ రుణాలు తీసుకున్నవారు సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు అలాగే డిసిసిలో వ్యవసాయ పరికరాలు లోన్స్ అందుబాటులో ఉన్నాయని రిజిస్ట్రేషన్ ఉన్న వారికి మాత్రమే లోన్స్ ఇవ్వబడతాయని తెలిపారు మా బ్యాంకులో డిపాజిట్లు చేసుకున్నట్లయితే అధిక మొత్తంలో వడ్డీ రేట్లు కాలపరిమితిని బట్టి ఇవ్వనున్నట్లు తెలిపారు తప్పనిసరిగా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నూకల రాధిక సురేందర్ ,ఎంపీటీసీ కత్తి స్వామి, సొసైటీ సీఈఓ రాజేష్ , సొసైటీ డైరెక్టర్ యాకు పాషా , నల్ల మాస యాకయ్య, ఎడ్ల రమేష్ ,మల్లయ్య ,బ్యాంకు సూపర్వైజర్ మోహన్ , సొసైటీ సిబ్బంది బ్యాంకు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎపి రాష్ట్ర పంచాయతీ పరిషత్ ఇన్‌చార్జిగా జలీల్

నవతెలంగాణ-గార్ల



కాంగ్రెస్ పార్టీ అనుబంధ పంచాయతీ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ గా ఎంఎ జలీల్ ను నియమించినట్లు అఖిల భారత పంచాయతీ పరిషత్ అధ్యక్షులు, మాజీ కేంద్ర హోం మంత్రి సుభోత్ కాంత్ సహయ్ అదేశాలు జారీ చేసినట్లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా జలీల్ మాట్లాడుతూ తెలంగాణ లో పని చేసిన అనుభవంతో ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ పరిషత్ అభివృద్ధికిశక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పంచాయతీ పరిషత్ ఇన్ చార్జ్ గా నియమించిన జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు సుభోత్ కాంత్ సహయ్,అనిల్ శర్మలకు కతజ్ఞతలు తెలిపారు.

మృతుడి కుటుంబానికి యూత్ కాంగ్రెస్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఇటీవల మతి చెందిన పిడుగు కేతమ్మ కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సందర్శించి రూ. 10,500లు ఆర్థిక సహాయం చేసినట్లు యూత్‌కాంగ్రెస్ గ్రామ నాయకులు చెన్నబోయిన శ్రీనివాస్ పిడుగురాము తెలిపారు గురువారం మృతి చెందిన కుటుంబాన్ని సందర్శించి ఓదార్చి వారి కుటుంబ సభ్యులు మనోధైర్యం నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరణ్.రవీందర్. ఉపేందర్.చంటి. అశోక్. రమేష్, మజీద్, మురళి, శ్రీకాంత్, ఈశ్వర్, రాజు, ముత్తయ్య, వెంకన్న, రంగన్న, మునేష్, నరేష్, బన్ను, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేయాలి

నవతెలంగాణ-గార్ల



సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణం లో భాగంగా భూములు కోల్పోతున్న భూ నిర్వాసిత రైతుల కు నష్టపరిహారాన్ని చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు భాగం లోకేశ్వరావు లు డిమాండ్ చేశారు.సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణం లో భూములు కోల్పోతున్న భూ నిర్వసితులకు నష్టపరిహారాన్ని చెల్లించేందుకు సియం కేసీఆర్ దష్టికి సమస్యను తీసుక వెళ్ళాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రంకు మానుకోట జిల్లా కేంద్రంలో సిపిఎం కార్యాలయంలో గురువారం సిపిఎం,తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో బాధిత రైతులతో కలిసి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ నిర్మాణంలో భాగంగా గార్ల మండలంలో పుల్లూరు, బుద్దారం, డోర్నకల్ ప్రాంతాలలో సన్న,చిన్నకారు రైతులు కాలువ నిర్మాణం కోసం మూడు సంవత్సరాల క్రితం సాగు భూములు ఇచ్చామని నేటి వరకు నష్టపరిహారాన్ని చెల్లించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాలు గా తమ భూములలో పంటలు వేసుకునే అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,కొంత మంది ఆర్థిక ఇబ్బందులు పడుతూ భూములు అమ్మిన నష్టపరిహారం డబ్బులు వస్తాయని అధిక వడ్డీ లకు అప్పులు తెచ్చుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని అందోళన వ్యక్తం చేశారు.అనేక సార్లు తహశీల్దారు, ఎంపిడివో కార్యాలయాల ముందు అందోళనలు చేయడం, అనేక సార్లు అధికారులకు,మంత్రులకు,జిల్లా కలెక్టర్‌లకు భూ నిర్వాసిత రైతులు కలిసి వినతిపత్రం అందజేసిన నేటి వరకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వాపోయారు.సియం కేసీఆర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్ళి నష్టపరిహారం చెల్లించే విధంగా ఒత్తిడి చేసి రైతులను ఆదుకోవాలని వినతిపత్రం లో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి వెంకన్న,గునగంటి రాజన్న,భూక్య నంద్య, వాంకుడోత్ మోహన్,గుగులోత్ వశ్య, ఇస్లావత్ రాము, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ఉద్యమించాలి : టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని టిపిసిసి సభ్యుడు లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయం, శివాలయాల పున ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి టీపీసీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఆదరణకు నోచుకోని కాకతీయుల కాలంనాటి వేణుగోపాలస్వామి ఆలయం శివాలయాల పునరుద్ధరణకు స్థానికుడు కోడూరు నరసింహారెడ్డి, సునీత దేవి దంపతులు ఆర్థిక చేయూత అందించడం గర్వకారణమన్నారు. గ్రామాల్లో ఆదరణకు నోచుకోని ఆలయాల పునరుద్ధరణకు స్థానికులు చేయూత అందించడం అభినందనీ యమన్నారు. 9 ఏళ్ల మోడీ పాలనలో దేశం అభివద్ధిలో వెనుకబడిందన్నారు. అదాని, అంబానీ వంటి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నాడన్నారు. పెద్ద నోట్లు రద్దు చేసిన క్రమంలో సామాన్యుల ఖాతాల్లో ఒక్కొక్కరికి 15 లక్షలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన ప్రధాని ఆ హామీని విస్మరించాడని దుయ్యబట్టారు. స్విట్జర్ ల్యాండ్ లోని స్విస్‌బ్యాంకులో వేలకోట్ల రూపాయల నల్లధనం ఉందని, దాన్ని వెనక్కి తీసుకువచ్చి సామాన్యులకు పంచాలని డిమాండ్ చేశారు.

స్విస్ బ్యాంకులో భారతీయులు దాచుకున్న అక్రమసొమ్ముపై రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నిస్తే దానికి మోడీ దగ్గర సమాధానం లేదన్నారు. రాహుల్ మాట్లాడిన విషయాలను మీడియాలో రాకుండా జాగ్రత్త పడ్డారన్నారు. దేశవ్యాప్తంగా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించిన బిజెపి ప్రభుత్వం ఒక్క ఉద్యోగమైన భర్తీ చేసిందా అని ప్రశ్నించారు. ఎల్ఐసి, రైల్వేలు, ఓడరేవులు, బ్యాంకులు ప్రైవేట్ శక్తులకు తెగ నమ్ముతూ చోద్యం చూస్తున్నాడన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధ్వాన్న పాలన సాగుతుందన్నారు. భూ కబ్జాలకు గులాబీ లీడర్లు ముందుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు కోసమే హాత్ సే హాత్ జోడో యాత్రను రేవంత్ రెడ్డి చేపట్టినట్లు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈనెల 24 25 26 తేదీల్లో చత్తీస్ ఘడ్ లోని రాయపూర్ లో నిర్వహించే ఏఐసీసీ ప్లీనరీలో దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లపై చర్చించనున్నామని, తాను ఈ ప్లీనరీలో పిసిసి సభ్యుని హోదాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. వైద్యుల సమస్యలపై ప్లీనరీలో మాట్లాడనున్నట్లు తెలిపారు.

సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల రాం రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ మధు గౌడ్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,లాక్యా నాయక్, వెంకటాచారి, కర్ర అశోక్ రెడ్డి, ఎన్ఎస్ యుఐ, యూత్ నాయకులు అనిల్,గిద్దె మల్లేష్,బానోత్ నవీన్, అభి,రాజు, విష్ణు,సైదులు, విజయ్,అరవింద్, గణేష్, బి.రాజు, యశ్వంత్, బిక్షపతి,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మెరుగుపరచాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల్లో గర్భిణీ స్త్రీలలో పౌష్టికాహార లోపాన్ని నిరోధించేందుకు సమిష్టిగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పౌష్టికాహారం క్రమబద్ధంగా నిరంతరంగా పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 1435 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని వాటిలో అద్దె చెల్లించే 463అంగన్వాడీ కేంద్రాల వివరాలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల పటిష్టతకు సర్పంచ్‌ల సహకారం ఎంతో ఉపయోగకర మన్నారు. వైద్యశాఖ అధికారులు అంగన్వాడి కేంద్రాలను సందర్శించి గర్భిణీ స్త్రీలు చిన్నారులు పిల్లల తల్లులు లలో హిమోగ్లోబిన్ శాతం పరిశీలిస్తూ నివేదిక సమర్పించాలన్నారు. గ్రామస్థాయిలో ఆర్‌బిఎస్‌కే అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా మార్చి మాసంలో తల్లి పిల్లల ఆరోగ్యం పై వైద్య అధికారులు అంగన్వాడీ కేంద్రాలలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. వేయింగ్ స్కేల్స్ అన్ని కేంద్రాల్లో తప్పనిసరిగా ఉండేవిధంగా అధికారులు ప్రజాప్రతినిధుల సహకారం కానీ దాతల సహాయం కానీ కోరాలన్నారు.

అంగన్వాడి కేంద్రాల నుండి పాఠశాలల్లో చేరే చిన్నారులకు వాళ్ల సామర్థ్యాన్ని తెలిపే పరీక్షలు నిర్వహించాలని మార్కుల లిస్టును కూడా ఇవ్వాలన్నారు. ఏజెన్సీలో నిర్మించే అంగన్వాడీ కేంద్రాల భవనాల కొరకు చేపట్టిన పనుల పై సమగ్ర నివేదిక అందజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ కనెక్షన్లు ఉన్న అంగన్వాడీ కేంద్రాల వివరాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు

అంగన్వాడీ ఉద్యోగుల వివరాలు నివేదిక ఇవ్వాలని అదేవిధంగా ఖాళీ వివరాలను కూడా సమర్పించాలన్నారు. ఐసిడిఎస్ అధికారులు ప్రతినెల సెక్టార్ వారీగా మేళ నిర్వహించాలన్నారు అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం కొరకు చేపట్టిన కూరగాయల సాగు వివరాలు ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులు నివేదిక ఇవ్వాలని సిబ్బంది పనితీరును గుర్తించి ర్యాంకింగ్‌ను బట్టి వారిని సన్మానించుకోవడం, క్యాష్ ప్రైస్‌లు ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని నర్మదా డాక్టర్ రాజకుమార్ ఉపవైద్యాధికారి మురళీధర్ ఐసిడిఎస్ ప్రాజెక్టులైన గూడూరు మహబూబాబాద్ డోర్నకల్ మరిపెడ, తొర్రూరు సిడిపిఓలు నీలోఫర్ ఆఫ్మీ డెబోరా ఎల్లమ్మ, శిరీష, హైమావతి, పోషణ అభయాన్ గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు కేసీఆర్ : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



పేదల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నాడని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరా కాలనీ ప్రభుత్వ పాఠశాల దగ్గర 24, 25 వార్డులకు సంబంధించిన కంటి వెలుగు శిబిరాన్ని మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి వ్యక్తి జీవితంలో వెలుగు నివ్వడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, స్థానిక కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, షేక్ ఫరీదా ఖలీల్, మార్నేని కిరణ్, అమీర్, రఘు, డా.అబ్దుల్ రౌఫ్, రామకష్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దోపిడి వ్యవస్థను కూల్చడం ద్వారానే సమస్యలకు పరిష్కారం

సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-గూడూరు

భారతదేశంలో ప్రజలు తమపై సాగుతున్న అనేక రకాల దోపిడిని రూపుమాపటానికి వ్యవస్థ మార్పే ఏకైక పరిష్కారం అని సిపిఐ ఎంల్ ప్రజాపందా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిఅన్నారు.నేడు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా గూడూరు ఆఫీస్ వద్ద ప్రజాపందా నాయకులు ఈరల్లి మల్లేష్ జెండాను ఆవిష్కరించి ఇచ్చినారు. అనంతరం ముఖ్య అతిధి గా హాజరై రవి మాట్లాడుతూ భారతదేశంలో రకరకాల రూపాలలో ప్రజలపై సాగుతున్న దోపిడీ అణిచివేత వివక్షత పోవాలంటే జనతా ప్రజాతంత్ర విప్లవ మార్గంలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకవర్గ పార్టీలు ప్రజల మధ్య చిలిక తీసుకువచ్చి మరింత కాలం అధికారాన్ని స్థిరపరుచుకుంటూ బహుళ జాతి కంపెనీలకు దేశ ప్రజల శ్రమశక్తిని సహజ సంపదలను దోచిపెడుతున్నారని అన్నారు.

నేడు కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్ అనుకూల చట్టాలతో దేశ ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ సంపదలను దోచిపెడుతూ మరోవైపు మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకొచ్చి పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శిం చారు. ప్రజలు ప్రజాస్వామి ధికవాదులు లౌకికవాదులు దేశభక్తులు ఐక్యమై మోడీ ప్రభుత్వం పాసిస్ట్ తరహా పరిపాలనను సంఘటితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

బంగారు తెలంగాణ తెస్తానన్న కెసిఆర్ ఎనిమిది సంవత్సరాల లో ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు.ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని కోటి ఎకరాలకు సాగునీరు అందలేదని రైతు రుణమాఫీ అమలు కాలేదని రైతు పంటకు బోనస్ ఇవ్వలేదని నిరుద్యోగ భతి ఊసే లేదని కేజీ టు పేజీ ఉచిత విద్యఅడ్రస్ లేదని ఆరోపించారు.

కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని టిఆర్ ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. ప్రగతిశీల యువజనసంఘం పి వైయల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య, కొమురు మళ్ళుతదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును సందర్శించిన జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గంధంపల్లి ఆసుపత్రి నందు ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి, హైదరాబాద్, రోటరీ క్లబ్, బంజారా హిల్స్ హైదరాబాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా 14 మంది స్పెషలిస్ట్ వైద్య బృందంతో నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను గురువారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ...క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ , రోటరీ క్లబ్ బంజార హిల్స్, హైదరాబాద్ వారు స్వచ్ఛందంగా మన మండలంకు వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం, దానికి మన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారం అందించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ క్యాంప్ నందు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, మౌత్ క్యాన్సర్ మొదలగు వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు అత్యాధునిక లాబొరేటరీస్ సౌకర్యంతో టెస్టులు ఉచితంగా నిర్వహిస్తున్నందున ఈ అవకాశంను మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని టెస్టులు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి హరీష్ రాజ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష, పిఓ డాక్టర్ సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ తాత గణేష్, కొత్తపేట సర్పంచ్ ఇర్ప మమత, భారత్ రాష్ట్ర సమితి నాయకులు బానోత్ మంత్రియ, గంధంపల్లి వైద్యులు విజయ్, బయ్యారం వైద్యులు సాగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ కోఆర్డినేటర్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనిత, క్యాన్సర్ హాస్పిటల్ నుండి రేడియాలజీ, క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ సౌజన్య, బందం సభ్యులు, హెచ్ఇఒ శ్రీనివాస రావు, సిహెచ్ఓలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు



నల్లెల మృతి పట్ల కాంగ్రెస్ సంతాపం

నవతెలంగాణ-గార్ల

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి మరణం కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని అ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు గురువారం తెలిపారు. కుమారస్వామి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి ని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పెంపకం

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని పుల్లూరు పంచాయతీ సూర్య తండాలో అంగన్ వాడీ కేంద్రం లో అంగన్ వాడీ టిచర్ నేత కాని ఎమేల్య అధ్వర్యంలో తోట కూర మొక్కల పెంపకాన్ని చేపట్టారు.అంగన్ కేంద్రం లో చిన్నారులు, గర్బిణి లు ,బాలింతలకు పోషక ఆహారం అందించే ఉద్దేశంతో న్యూట్రిషన్ గార్డెన్ ను ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఆకు కూరలు, కూరగాయలు మొక్కలు పెంచుతున్నట్టు అంగన్ వాడీ టిచర్ ఎమేల్య తెలిపారు. ప్రతి అంగన్ వాడీ కేంద్రం లో ఆకు కూరలు, కూరగాయలు మొక్కలు పెంచాలని కోరారు.

బీజేపీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో వ్యాప్తంగా బీజేపీ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య గౌడ్, జిల్లా ఉపాధ్య క్షుడు రంగు రాములు గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీకి ప్రజాదరణ పెరిగిందని, ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. మోడీపథకాలను రాష్ట్రంలో అమలు చేయకుండా కేసీఆర్ ప్రభుత్వం అడ్డుకుంటుందని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడి 8 ఏళ్ల దాటిన నేటి వరకు కొత్త రేషన్ కార్డుల ఊసే లేదన్నారు. కేసీఆర్ అవినీతి పాలనను అంతమొందించి, బీజేపీ అధికారంలోకి వస్తే డబుల్ ఇంజన్ ప్రభుత్వంలో పేదప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గడపురం బిక్షపతి, సాయిని రవి, తొర్రూరు మండల అధ్యక్షుడు పల్లె కుమార్, సురేష్, అనిల్, జలగం అనంద్, సుక్యా పాల్గున్నారు.

డైరెక్టర్ దిల్ రాజుకు ఘన సన్మానం

నవతెలంగాణ-బయ్యారం



మండలానికి వచ్చిన సినీ డైరెక్టర్ దిల్ రాజుకు బాల్యతండా గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. మండలంలోని గ్రామీణ ప్రాంతమైన బాల్యతండా గ్రామంలో పుట్టి తన మాటలనే ఆయుధంగా మార్చుకొని పాటలరూపంలో తనవృత్తిని ఎన్నుకొని భాగ్యనగర్‌కు బయలుదేరి కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన అంగోత్ బీమ్స్ గురువారం బాల్యతండ గ్రామానికి మంచి పేరును తీసుకురావడం జరిగిందని దానిలో భాగంగా బలగం సినిమా బృందం మొత్తం బాల్యతండా గ్రామానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా బాల్యతండా గ్రామానికి వచ్చిన దిల్ రాజు, సినిమా హీరో ప్రియదర్శి, సినిమా సిబ్బందికీ గ్రామం తరపున ధన్యవాదాలు తెలుపుతూ దిల్ రాజును, కాశీరంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ లక్ష్మి సుధాకర్ నాయక్, బానోత్ రంజిత్ కుమార్, అజ్మీర కళ్యాణ్, గుగులోత్ సురేష్, నాయక్ విక్రమ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టీం సభ్యులను కలిసిన నాయకులు...

మండలంలోని బల్యతండా గ్రామానికి విచ్చేసిన అగ్ర నిర్మాత దిల్ రాజు, బలగం సినిమా యూనిట్ బలగం సినిమా మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరోలియో, సీఐ కాశీరాంలను మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం ఎంపీటీసీ జర్పుల కవిత శీను నాయక్, రామచంద్రపురం సర్పంచ్ పోలెబోయిన వెంకటేశ్వర్లు, బల్యతండా గ్రామ అధ్యక్షులు అజ్మీర దేవుజీ నాయక్, బోడ బాలు నాయక్, జరుపుల రాము నాయక్, గూగుల్ రమేష్ నాయక్, భూక్యా రమేష్‌నాయక్, భూక్యా లచ్చి రామ్ నాయక్, గూగులోతు శంకర్ నాయక్, జరుపుల బద్రు నాయక్, బానోతు రాజు నాయక్, అజ్మీర కుమార్ నాయక్, భూక్యా మోహన్ నాయక్, అజ్మేరా తులచ్య నాయక్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియదే కీలకపాత్ర



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వ పథకాలను, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలకపాత్ర పోషిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంలో సోషల్ మీడియాఎంతో ఉపకరిస్తుందన్నారు. మండల వ్యాప్తంగా సోషల్ మీడియా ప్రతినిధులు రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు కార్యక్రమాలను అనుని త్యం ప్రజలకు చేరవేయాలని సూచించారు.అనంతరం మండల పరిధిలోని రాజమాన్‌సింగ్‌తండా, మోత్య తండాల్లో గిరిజను లతో సమావేశమై, ఈనెల 26న నియోజకవర్గ కేంద్రంలోని నిర్వహించ తల పెట్టిన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు మండల వ్యాప్తంగా నాయకులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుగులోత్‌పటేల్‌నాయక్, ధరావత్ భీమానాయక్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎదునూరి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయ సోమన్న, ఎర్ర సబిత వెంకన్న, జాటోత్ కిషన్, భూక్యా దస్రు, ఈరెంటి శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రసాని రామూర్తి, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాకఅనిల్, ధరావత్ దేవేందర్, దేశెట్టి వెంకటేష్, కూతురు అనుదీప్ పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ఎం హైమావతి ఆధ్వర్యంలో జిల్లా సెక్టోరి యల్ ఆఫీసర్ కె.సుభాష్, టీంసభ్యులు ఆనంద్‌మోహన్, కుమారస్వామి, ఇతర సభ్యులు ఏనుగల్లు ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రత్యేక తరగతుల గూర్చి, పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతశాతం గురించి ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

5

హనుమకొండ, వరంగల్

శుక్రవారం 24 ఫిబ్రవరి 2023



వివాహ వేడుకకు హాజరైన జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట సింగారం గ్రామానికి చెందిన చుంచు లక్ష్మయ్య కుమార్తె వివాహ వేడుకకు గురువారం మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై కాబోయే వధువు ఝాన్సీని ఆశీర్వదించారు. ఈ కార్యాక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పోలేబోయిన వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు రాసమళ్ళ నాగేశ్వరరావు, నందగిరి భద్రయ్య, బొగ్గారపు నాగేశ్వరరావు, గోపాల్ నాయక్, ధనసరి భద్రం, చాట్ల వెంకన్న, యేపే శ్రీరాములు, గోపాల్, రాందాస్‌లు పాల్గొన్నారు.

కుక్కల, కోతుల బెడద నివారించాలి



నవతెలంగాణ-కాశీబుగ్గ

వరంగల్ నగర పాలక సంస్థ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతి డివిజన్‌లో క్యాంపులు ఏర్పాటు చేసి కుక్కల, కోతుల బెడదను నివారించాలని టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. గురువారం నగరంలోని వెంకట్రామ జంక్షన్ సమీపంలోని దయానంద కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మీసాల ప్రకాష్ మాట్లాడుతూ నగరంలో కుక్కలు కోతులు వీధుల వెంట తిరుగుతూ ప్రజలను, చిన్నపిల్లలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాదులో జరిగిన ఘటనలు వరంగల్ నగరంలో పునరావతం కాకుండా చూడాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచన రవీందర్, సందేల లాజర్, జంగం ప్రభాకర్, నర్మెట చిన్న, పోలేపాక విశాల్, బాబు, అన్వేష్, యాకూబ్, చంద్రమౌళి, శారద, కీర్తి, జహీర, విజయ పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆందోళన



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో వెంగమాంబ రైస్ మిల్లు లీజుకు తీ సుకున్న అదే గ్రామానికి చెందిన సిరిపోతు మల్లయ్య ఇంటి ముందు రైస్‌మిల్‌ఓనరు కుటుంబ సభ్యులు, మరో మిల్లు ట్రేడరు గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 15 ఏళ్ల క్రితం సిరిపోతు మల్లయ్య అనే వ్యక్తి ఏనుగల్లులో మిల్లు లీజుకు తీసుకొని నడుపుతున్నాడు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మల్లయ్య ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మిల్లుకు సంబంధించి సివిల్ సప్లైకి పెట్టాల్సిన బియ్యం సరైనటైముకు పెట్టకపోవడంతో మిల్లుయజమానిపై కేసు నమోదు అయింది. ఈక్రమంలో వెంగమాంబ రైస్‌మిల్లు పేరు మీద సుమారుగా రూ. 1.50 కోట్ల బియ్యం తురకల సోమారం క్రాస్‌రోడ్ వద్ద ఉన్న విజయలక్ష్మి రైస్ మిల్లు ఓనర్ మల్లయ్యకు ఇచ్చిన ధాన్యంకు సంబంధించి సుమారుగా రెండు కోట్ల బియ్యం సివిల్ సప్లైకి బాకీపడి ఉన్నారు. కాగా లీజుకు తీసుకున్న మల్లయ్య ఇట్టి బియ్యం సివిల్ సప్లైకి ఇవ్వాల్సి ఉండగా ప్రస్తుతం మల్లయ్య కుటుంబ సభ్యులు మాకు సంబంధం లేదని అంటున్నారని బాధితులు వేలూరి రోశమ్మ, వేలూరు వెంగయ్య, దళపతి శ్రీనివాసరాజు, దళపతి విజయ, నిర్మల ఆరోపించారు. మాకు న్యాయం జరిగేవరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని బాధితులు మల్లయ్య ఇంటి ముందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని సముదాయించి పోలీస్‌స్టేషన్ కు తీసుకెళ్లారు.

బాధిత కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మామిళ్ళపెల్లి అనసూర్య, నాగులఐలమ్మ కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి-సోమేశ్వరరావు గురువారంపరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం బాధిత కుటుంబాలకు చెందిన సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, టీఆరెఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిందితునిపై ర్యాగింగ్, అట్రాసిటీ కేసు నమోదు

నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ కళాశాల పీజీవిద్యార్థిని ధరావత్ ప్రీతి ఆత్మహత్యా యత్నం కేసులో ప్రీతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు సైఫ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు ర్యాగింగ్ కేసులను మట్టెవాడ పోలీసులు నమోదు చేశారు. ఈ మేరకు గురువారం రాత్రి పత్రికలకు ప్రకటనను జారీ చేశారు. వేధించి ప్రీతిఆత్మహత్యయత్నానికి కారకుడుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితునిపై ఎస్సీ, ఎస్టీ నమోదు చేశామని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ పేర్కొన్నారు. బాధితురాలి కుటుంబీకుల ఫిర్యాదుమేరకు విచారణ జరిపి ప్రాథమికంగా కేసు నమోదు చేశామని తదుపరి విచారణ అనంతరం శాఖ పరమైన చర్యలు ఉంటాయని తప్పు చేస్తే ఎంతటి వారైనా చట్టం ముందు శిక్షార్హులేనని దోషులు ఎప్పటికైనా తప్పించుకోలేరన్నారు.

సంస్థాగతంగా పూర్తి స్థాయిలో విచారణ లేకుండా సామాజిక మధ్యమాల్లో వస్తున్న సమాచారం సరైనది కాదని పోలీసుల దర్యాప్తు కొనసాగుతుందని అందరూ సంయమనం పాటించాలని పోలీసులు సూచించారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ నియోజకవర్గంలో రైతన్న మెదులుకుంటున్న ధరణి సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు భూక్య మురళి డిమాండ్ చేశారు. టీపీసీసీ రేవంత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ హత్ సేహాత్ జూడో యాత్ర ప్రారంభించారు. తొలిరోజు గురువారం మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామం నుండి ప్రారంభమై ముడుపుగల్ గ్రామం నుండి భజన తండా గ్రామంలో ముగిసింది మురళి నాయక్ మాట్లాడారు ధరణి సమస్యల మూలంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని అన్నారు ధరణి సమస్యల పరిష్కారం కాకపోవడంతో రైతుబంధు రావడంలేదని పంటలు అమ్ముకోవడానికి ఇబ్బంది జరుగుతుందని రాయితీలు అందడం లేదని అన్నారు ఎన్నికల ముందు టిఆర్ఎస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు మీ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని డబుల్ గహాలు ఇవ్వాలని పేదలందరికీ రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు

బీసీల ఆత్మీయ అభినందన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గురువారం రోజున హనుమకొండ రాంనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యలయంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన బైరి రవి కృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కుల్కచర్ల శ్రీనివాస్ ముదురాజ్ కు ఫిబ్రవరి 26వ తేదీ ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు ఆర్ట్స్అండ్‌సైన్స్ కాలేజ్ ఆడిటోరియం గ్రౌండ్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు బీసీప్రజాప్రతినిధులు, బీసీ ప్రజా సంఘాల నాయకులు, బీసీ ఉద్యోగస్తులు, బీసీ విద్యార్థులు, బీసీ యువత మరియు బీసీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, సబ్బు అనిల్ కుమార్, కాసగాని అశోక్, పంజాల మధు గౌడ్, బీసీ యువజన సంఘం నగర అధ్యక్షులు రాసురి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలివ్వాలి

సీపీఎం కేంద్ర కమిటి సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

జక్కాలోద్ది ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు జీవో నెం.58 ప్రకారం పట్టాలిచ్చి పక్కాగహాలు నిర్మించి ఇవ్వాలనిలేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ఉద్యామాలు చేస్తామనీ సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య తెలంగాణ ప్రభుత్వాన్నిహెచ్చరించారు. సీపీఎం రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా జక్కలోద్ది బెస్తం చెరువులో గుడిసెల ప్రాంతాన్ని గురువారం రాత్రి సందర్శించి మాట్లాడారు. గత కొన్ని నెలలుగా గుడిసెల్లో ఉంటూ భూపోరాటాలు చేస్తున్న మీ పోరాటం ఎంతో గొప్పదని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 9 ఏళ్ల గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు 100 గజాల ఖాళీస్థలాలు ఉన్న పేదలకు 5 లక్షల రూపాయల మంజూరు దళితులకు మూడెకరాల భూమి గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్లపట్టాలు వాగ్దానం చేయడం జరిగింది ఇప్పటివరకు ఏఒక్క వాగ్దానం కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చలేదు వరంగల్‌కు వచ్చి 6 నెలలో మీకు డబల్ బెడ్ రూమ్ కట్టిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చారు. అమీలు అమిలుగానేగ మిగిలిపోయాయి నిరుపేదలందరూ ఇళ్ల కిరాయిలు కట్టలేక చేసుకుందామంటే పని లేక ఉద్యోగం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఒక పక్కన కేంద్రలో వున్నా బీజేపీ ప్రభుత్వం విపరీతంగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ఆకాశాన్ని అంటుతున్న ప్రజలు దుర్భరమైన జీవితాలు గడుస్తుంటే పాలకులు ఏమాత్రం పట్టించుకోకుండా పన్నుల మీద పన్నులు వేస్తూ ప్రజలను పట్టించుకోవడం లేదనీ విమర్శించారు.

నిరుపేదలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చా లని గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు 58 జీఓ ప్రకారంగా పట్టాలిచ్చి పక్కా గహాలు కట్టివాలని డిమాండ్ చేశారు లేని ఎడలదశలవారీగా ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి రంగయ్య, సీపీఎంరంగశాయపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య, ఏరియా కమిటి సభ్యులు ఓదెలు, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు రామసందీప్, పార్టీ శాఖ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్యాన్ని నీరుగారుస్తున్న కాంట్రాక్టర్

గుల్ల అవుతున్న ప్రభుత్వ ఖజానా

కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన ఇంజనీరింగ్ అధికారులు

నిరసనలకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆత్మకూరు మండలాన్ని ఆదర్శనంగా అభివద్ధి చేయాలనీ దృఢ సంకల్పంతో కోట్లాది రూపాయలతో అభివద్ధి పనుల కోసం నిధులు తీసుకొస్తే కాంట్రాక్టర్ లు లాభాపేక్షే ధ్యేయంగా పెట్టుకొని నాసిరకం పనులు చేస్తూ భారీగా బిల్లులు స్వాహా చేయడంతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లక్ష్యం నీరు కారిపోతుంది.10నెలల క్రితం ఆత్మకూరు మండలంలో నీరుకుళ్ల క్రాస్ రోడ్డు వద్ద చలివాగు ప్రాజెక్టు లో నిర్మించిన చెక్ డ్యాములకు మూడు కోట్ల డెబ్బై ఐదు లక్షలతో నిర్మించిన పనులు నాసిరకంగా నిర్మాణం కావడంతో చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు పలు విమర్శలు చేస్తున్నారు.ఇప్పుడు అదే కాంట్రాక్టర్ కు 1కోటి 75 లక్షలతో ఆత్మకూరు మండల కేంద్రంలోని నిర్మిస్తున్న పెద్ద చెరువు కాలువ నిర్మాణ పనులను అప్పగించారు.ముడుపులతో ఇంజనీరింగ్ అధికారులతో కుమ్మకై ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి కాంట్రాక్టర్ రమేష్ స్వయంగా తానే ఇంజనీర్ గా అవతారంఎత్తి తన ఇష్ట రాజ్యాంగ ఒక ఫీట్ కు బదులు ఆరు ఇంచుల నుండి తొమ్మిది ఇంచుల వరకు మాత్రమే కాంక్రీట్ వేస్తున్నారు.అడుగు భాగంలో గట్టితనం చేయకుండా అందులో కూడా ఇసుకకు బదులు స్టోన్ డస్ట్ కలిపి వేయడంతో మరుసటి రోజే పెచ్చులుగా బిచ్చలు బిచ్చులు గ ఊడి పోతుందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.దింతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామాన్ని ఆదర్శగా అభివద్ధి చేయాలనే లక్ష్యానికి కాంట్రాక్టర్ తో పటు తన అనుచర ఘనం బినామీ పేర్లతో కాంట్రాక్టర్ పనులు చేస్తూ భారీగా నిధులు స్వాహా చేస్తూన్నా విషయాన్నీ గ్రామస్తులు గమనిస్తున్నారు.దీనితో ఎమ్మెల్యే ప్రజలకు చేరువ కావాలనుకునే సమయంలోనే వీరీ వల్లేనే దూరం అవుతున్నారనే చర్చ మండలంలో హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్యే ఎలక్షన్ సమీపిస్తుండడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వస్తున్నా నిధులతో ఆదర్శంగా పనులు చేస్తున్నా కూడా అందులో నాణ్యత లోపించడంతో విమర్శలకు గురవుతున్నారు..10నెలల క్రితం కాంట్రాక్టర్ రమేష్ నీరుకుల్ల గ్రామంలో ఎస్ఆర్ఎస్పీ కాలువను కూడిపి చెరువులో మట్టిని ఎలాంటి అనుమతులు లేకున్నా తాను పట్టిన కాంట్రాక్ట్ పనులకు పోసుకున్నారని విమర్శలు భారీగానే ఉన్నాయి.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ సొమ్మును కాజేసే కాంట్రాక్టర్ రమేష్ పై చర్యలు తీసుకోపోతే ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తుంది.

కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

జిల్లా అధికారులు వెంటనే స్పందించి నాసిరకం పనులు చేస్తూ ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న కాంట్రాక్టర్ రమేష్ లైసెన్స్ రద్దు చేసి అలాగే కాంట్రాక్టర్ తో కుమ్మక్కై నాసిరకం పనులకు సహకరిస్తున్న పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపూర్ రమేష్ డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అండదండలతో కాంట్రాక్టర్ గతంలో కూడా నీరుకుల్ల క్రాస్ రోడ్ వద్ద చలివాగు వద్ద చెక్ డ్యామ్ పనులు నాసిరకంగా చేసి భారీగా బిల్లులు దోసుకున్నారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోపోతే ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పేదలను ఆదుకుంటున్న సీఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-దామెర

నిరుపేదలకు అభాగ్యులను ఆదుకుంటున్న సిఎం రిలీఫ్ ఫండ్ అని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం హనుమకొండలోని నివాసంలో నియోజకవర్గంలోని దామెర మండలానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు రూ.3.90 లక్షలచెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నదని మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతున్నదని తెలిపారు, పేద ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం కషి చేస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ , కష్ణమూర్తి, శంకర్, రఘుపతి రెడ్డి , తదితర నాయకులు లబ్దిదారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆత్మ కూర్ మండలానికి చెందిన 9 మంది బాధితులకు రూ.2,65,500ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుమలత రజినీకర్,జడ్పీటీసీ రాధికరాజు,ఏఎంసి చైర్మన్ రాధారవి,అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు,మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి,ముఖ్య నాయ కులు,కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

సంగెం : పేదలకు కష్టకాలంలో సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని నివాసంలో గురువారం వరంగల్ జిల్లా సంగెం,గీసుగొండ,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన 39 మందికి రూ.14,05,500లు విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలు సాగర్ రెడ్డి, కార్పొరేటర్ సుంకరి శివామనిషా,మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : సీఎంఆర్ఎఫ్ కింద మండలానికి చెందిన 12మంది లబ్ధిదారుల కి రూ.4.01 లక్షల చెక్కులు ఎమ్మెల్యే ధర్మారెడ్డి గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, దళిత బంధు జిల్లా సభ్యులు మచ్చ రవీందర్, నడికూడ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుధాటి వెంకన్న, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడికందుల శివ, బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


వీధి కుక్కలతో పరేషాన్ - ఆందోళనలో తల్లిదండ్రులు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల హైదరాబాద్‌లో ఓచిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసి చంపిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆయా ప్రాంతాలలో ప్రజలు ఈ ఘటనతో భయంతో వణికి పోతున్నారు. ప్రమాదాలు జరిగినపుడే హడావిడి చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదిశగా శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోక పోవడంపై పలువిమర్శలు వినిపిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ కేంద్రంలో వీధికుక్కల స్వైర విహారంతో నిత్యం పాఠశాలకు, ఇతర పనులపై బయటకు వెళుతున్న ప్రజలు ఇంటికి వచ్చేవరకు భయంతో వణికిపోతున్నారు. వీధికుక్కలు కనిపిస్తే చాలు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఘటనతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విధానాలపై ప్రజాప్రతినిధులు, అధికారులపై శాపనార్థాలు పెడుతున్నారు. వీధి కుక్కలను అరికట్టడంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన డివిజన్ అధికారులు, ప్రజాప్రతినిధులు వీధికుక్కల దాడిలో ఎవరికి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రామాలయ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

రామాలయ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని శ్రీరామ సేవా సమితి భక్తుడు అనుమాండ్ల విద్యాసాగర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం ఆర్టీసీ కాలనీలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీసీతాలక్ష్మణహనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన తన వంతు బాధ్యతగా ఆయోధ్య రామజన్మ భూమి నుంచి సేకరించిన మట్టిని, ధ్వజాన్ని, గంగాజలాన్ని వేద పండితులకు అందజేశారు. అనంతరం ఉత్సవమూర్తుల దాన్యాదివాసము వంటి ఇత్యాది పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ కందుకూరి సంజీవ్, శీలం యాదగిరి, శ్రీరామసేవా సమితి సభ్యులు, ఆర్‌టీసీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రతి జన్మ దినం ప్రజా శ్రేయస్సుకు దోహదపడాలి

ఘనంగా డీసీసీబీ డైరెక్టర్ హరిప్రసాదరావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

ప్రతి ఒక్కరి జన్మదిన వేడుకలు మంచి పనులకు నాంధిగా మారాలని సర్పంచ్ సంపత్ అన్నారు గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, తొర్రూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, వరంగల్ డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు డివిజన్లోని పెద్ద ముప్పారం గ్రామంలో అనాథ ఆశ్రమంలో బియ్యం పంపిణీ చేసి సోమరం గ్రామంలో జన్మదిన వేడుకలు పండగ వాతావరణం మధ్యన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో పుట్టిన రోజు వేడుక ప్రత్యేకమైనదని, దాన్ని ప్రజల మధ్య జరుపుకోవడం ఎంతోసంతోషాన్ని ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపత్ కుమార్, కట్టమల్లు, ఏకాంబరం ,దినేష్ ,కుమార్ ,అశోక్ ,దర్గయ్యయ, రాజ్నా, హుస్సేన్, చరణ్ , తదితరులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణను అరికట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట

మార్కండేయ కాలనీలోని సర్వేనెంబర్111/32 గల 10 గుంటల స్థలాన్ని పక్కనే గల ఈక నారాయణ ఆక్రమించాడంటూ మార్కండేయ కాలనీ సభ్యులు తహశీల్దార్ వాసం రామ్మూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ 1998లో ఏడెకరాల 19 గుంటలతో భూ బదలాయింపు చట్టం ప్రకారం స్థలాన్ని ప్రభుత్వానికి అందజేసి పద్మశాలి కులస్తులకు అప్పటి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. పట్టాలు కలిగిన పద్మశాలి కులస్తులు ఇంటినిర్మాణం చేపడుతుంటే ఈక నారాయణ కట్టుకొనివ్వకుండా అడ్డుపడుతున్నా రని, ఇల్లు కట్టినట్లయితే కూల్చివేస్తానంటూ బెదిరిస్తున్నారని కాలనీవాసులు అంటున్నారు. గతంలో ఇదే విషయంపై సర్వే చేయించి స్థలానికి నారాయణ ఆక్రమించాడని అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఇకనైనా అధికారులు కలుగజేసుకుని తమ భూమిని తామకిప్పించాలని మార్కండేయ కాలనీవాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పెండెం శివానంద్, బాల్నే సుభాష్, జడల శ్రీనివాస్, మల్లేశం, ఆడెపు కొమ్మాలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

టీజీఎస్ మహాసభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఈనెల25న నిర్వహించనున్న తెలంగాణ గిరిజన సం ఘం రెండవ మహాసభనువిజ యవంతం చేయాలని ఆసం ఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్.శ్రీరాంనాయక్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని రాంనగర్‌లోని గిరిజన సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన తెలంగా ణ గిరిజన సంఘం సమా వేశం లో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాల్లో నివసిస్తున్న గిరిజనుల సమస్యల్ని చర్చించి భవిష్యత్తు పోరాటాలను రూపొందించడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 10శాతం రిజర్వేషన్, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమ లు, కాంటాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయించడం, పట్నాలలో నివసిస్తున్న బంజారా ఎరుకల తెగల గిరిజనులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, గిరిజన యూనివర్సిటీని వెంటనే ప్రారంభించాలని, కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్ పెంచాలని, హనుమకొండ జిల్లా కేంద్రాలలో ఆశ్రమ పాఠశాలలో కాలేజీ హాస్టల్‌లో గర్ల్స్ హాస్టల్స్ ఎస్ఎంఎస్ పెంచాలని, నిరుద్యోగులకు ఐటిడి ద్వారా లోన్స్ సౌకర్యాలు కల్పించాలని ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరుచేయాలని, ఎస్సీ ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ మహాసభలో అనేక విషయాలు చర్చించి భవిష్యత్తు పోరాటాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వి.వీరన్ననాయక్, తిరుపతి, జగన్, రమేష్, సమ్మయ్య, సారయ్య, భాషా, నరసింహ, శ్రీకాంత్, కవిత, రమా తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు కోరారు. గురువారం 18వ డివిజన్ పరిధిలోని అబ్బనికుంటలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తినగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ వస్కులబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని దృష్టిలోపాన్ని నివారించుకోవాలన్నారు. అనంతరం కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ జ్యోతి సూపర్ వైజర్ వైకుంఠం, కడారి రాజేందర్, రాజేష్, బంక సరిత, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, శ్రీవాణి, సంధ్యారాణి, స్వప్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి అన్నారు. డివిజన్ పరిధిలోని జూబ్లీ మార్కెట్ వద్ద కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం కార్పొరేటర్ విజయశ్రీ రజాలి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధులత, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, ఏఎన్ఎంలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలో మేకలకు, గొర్రెలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నట్టల నివారణ మందు పంపిణీ చేసినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల గొల్ల కురుమ, యాదవ సోదరులు ప్రభుత్వం నుండి ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల నివారణ మందులను గొర్లకు, మేకలకు తాగించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌వో రమేష్ బాబు, జేవివో సారంగం, యాదవులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని గోరుగుట్టతండా గ్రామపంచాయతీ పరిధిలో గురువారం సర్పంచ్ బానోతు వెంకన్ననాయక్ ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ప్రధానంగా గొర్రెలు,మేకలలో ఎదుగుదలకు నట్టల నివారణ మందు తప్పకుండా వేయించాలని, గొర్రెల,మేకల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువుల వైద్య సిబ్బంది, గోపాలమిత్ర లు లక్ష్మణ్, కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నాం అని మండల కార్యదర్శి అమీర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లాప్రజా పరిషత్అమ్మాపురం పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకష్ణ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఎస్ఎఫ్ఐ, పోరాటాలే కాదు విద్యార్థులు చదువుల్లోనూ ముందుండాలని కోరుకుంటూ మార్చి 2,3 తేదీల్లో మండల, పట్టణ, జిల్లాస్థాయి పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కలిగి ఉండాల అని లక్ష్యంతో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాము,వెంకటేష్,వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల తెగుళ్లపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి రాం నర్సయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

పంటలు తెగుళ్ళ బారిన పడకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేయాలని వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి రాం నర్సయ్య సూచించారు. గురువారం వర్ధన్నపేట, కట్ర్యాలల్లో కాళమ్మ కుమారస్వామి, మొక్కజొన్న పంటను సందర్శించారు.ఈ సందర్భంగా ఎంఏవో రాంనరసయ్య మాట్లాడుతూ మొక్కజొన్నలో ఆకుమాడు తెగులు, కత్తెర పురుగు ఆశించడం, ఎండు తెగులు గమనించడం జరిగిందన్నారు. ఈ ఆకుమాడు ఎండు తెగులు నివారణ కు ట్రాఫిక్ కొనజోల్ 2 ఎంఎల్ 1 లీటర్ నీటికి లేదా డైపెన్ క్రోనోజోల్ 0.5 ఎంఎల్ లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలి అని అన్నారు. ఎండు తెగులు నివారణకు ముఖ్యంగా కాపర్ ఆక్సిక్ క్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు వేర్లు తడిసేలా డ్రించిన్ చేయాలన్నారు. కత్తెర పురుగు నివారణకు తొలిదశ పురుగు నివారణకుగాను యమామెట్ బెంజోయేట్ 0.5 గ్రాములు లేదా కొరజిన్ 1.5ఎంఎల్ లీటర్ నీటికి కలిపి వేపనూనె ఐదుశాతం 5 ఎంఎల్ నీటికి కలిపి పిచికారిచేయాలన్నారు. అదేవిధంగా వారంపది రోజులు తేడాతో పురుగు తీవ్రత ఎక్కువ ఉన్నచో సున్నం, ఇసుక మొక్కజొన్న సుడులలో వేసిన పురుగు అలర్జీకి గురై చనిపోవడం జరుగుతున్నదన్నారు. పొటాష్ పోషక లోపాలను, 30కేజీ క్రాప్ 60రోజులకుతప్పకుండా వెయ్యాలన్నారు. జింకులోప ము నివారణగాను 13-0-45 10 గ్రాములు ఒక లీటర్ నీటికి ఫార్ములాకో రు-4 ,2 ఎంఎల్ అదేవిధంగా జింక్ సల్ఫే ట్ రెండు గ్రాములు 1 లీటర్ నీటిలో కలిపి19-19-19 ఒక కిలో ఎకరంకి కలు పుకొని పంటపై పిచికారి చేసుకుని పోషకలోపాలను సరి చేసుకుంటే మంచిది ఆశించిన దిగుబడులు వస్తాయన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల రాస్తారోకో

నవతెలంగాణ-నర్సంపేట

కాకతీయ మెడికల్ కళాశాలలో రెండు రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది, ప్రీతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ,ఐద్వా, ఏబిఎస్ఎఫ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, బొట్ల నరేష్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గడ్డమీద బాలకష్ణ, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి.ఫరీదా మాట్లాడుతూ రోజురోజుకీ మహిళల మీద అఘాయిత్యాలు, వేధింపులు పెరిగిపోతున్నాయని అన్నారు.వీటిని అరికటాల్సినటువంటి ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. అమ్మాయిల రక్షణకి అనేక చట్టాలు తీసుకొచ్చినప్పటికీ చట్టాలు చుట్టాలుగా మారుతున్నాయి తప్ప పకడ్బందీగా అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. షీటీంలోని తీసుకొచ్చి అనేక మాటలు గొప్పలుగా చెప్తున్నటువంటి ప్రభుత్వాలు మహిళల మీద జరుగుతున్న దాడులను అరికట్టడంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రధానంగా మున్న జరిగినటువంటి మెడికో విద్యార్థి ఆత్మహత్యాయత్నం సీనియర్ మెడకు విద్యార్థి వేధింపుల వల్లనే ఆత్మహత్యాయత్నం చేస్తుందని తోటి విద్యార్థులు చెబుతున్నప్పటికీ, ఆ కళాశాల హెచ్ఓడి మాత్రం అలాంటిది ఏదీ లేదని చెప్పడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం మెడికో విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై విచారణ జరిపి సంబంధిత నిందితుడిపై పై చర్యలు తీసుకోవాలని, కళాశాల హెచ్ఓడిని విధుల నుంచి తొలగించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థి ప్రజాసంకల్ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి , కలకోటి అనిల్, ఐద్వా పట్టణ అధ్య క్షురాలు వజ్జంతి విజయ,కోశాధికారి బిట్ర స్వప్న, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు, పైసా గణేష్, రాహుల్, ఎస్ఎఫ్ఐ నాయకులు, రాజేందర్,సురేష్ విద్యార్థినీలు పాల్గొన్నారు.



బీజేపీని మాదిగ వాడల్లోనికి రానివ్వం

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ



నవతెలంగాణ-వేలేరు

అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు మాటఇచ్చి తీరఅధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ పార్టీ మాదిగలను మోసం చేస్తోందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ పిలుపు మేరకు మార్చి 15న జరుగు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్బంధం విజయవంతం చేయటం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మాదిగల సంగ్రామ పాద యాత్రలలో భాగంగా గురువారం వేలేరు మండలంలో ఎమ్మెస్పీ వేలేరు మండల సీనియర్ నాయకులు కనుకం రాజయ్య మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న పాదయాత్రలో జన్ను దినేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటానికి మొదటినుండి మద్దతు తెలుపుతూ వస్తున్న బీజేపీ 2014లో కేంద్రంలో అధికారంలో రాక ముందు బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని మాట ఇచ్చి తీర అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్న కూడా వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తోందని దాని వల్ల మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాట రాకుండా మాదిగలు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాలలో అభివృద్ధిలో నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 15న రాష్ట్రరాజధాని హైదరాబాద్‌ను లక్షలాది మంది మాదిగలతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

రాజధాని హైదరాబాద్ దిగ్బంధం విజయవంతం చేయడానికి ప్రతిమాదిగ హైదరాబాద్‌కు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ,జిల్లా కో కన్వీనర్ గంగరపు శ్రీనివాస్ మాదిగ, పాదయాత్ర బృందం, జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ, ఏలూరి కరుణాకర్, జిల్లేలా పెరుమయ్య మండల నాయకులు రమంచ యేసు, బొడ్డు శాంతిసాగర్ మాదిగ, అక్కల శంకర్, జోగు మల్లయ్య, జోగు సారయ్య, మోతే ఎల్లయ్య గోవిందు రవికుమార్ మాదిగ, కొట్టే కళ్యాణ్ మాదిగ, చిలుక రాజు మాదిగ, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ పద్ధతి మార్చుకో... వచ్చేది మా ప్రభుత్వమే

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శివాజీ మహారాజ్‌పై తోట పవన్ తప్పుడు వ్యాఖ్యలు చేసాడన్న అభియోగంతో బీజేపీ కార్యకర్తలు దాడి చేసారని ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు రాజకీయ వైరంతో తోట పవన్‌పై దాడి చేయడానికి ముందు నుంచే పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ గూండాలు పవన్‌పై దాడిలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ముఖ్య అనుచరుడు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తో కలిసి నిందుతులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. ఈరోజు హనంకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కూడా చైర్మన్ సుందర్ రాజ్ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికారంలో ఉంది అధికార పదవులను ఎవరికీ కట్టబెట్టిందనేది ఎస్బి హెచ్ కాలనీలో కూడా చైర్మన్ సుందర్ రాజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, సమావేశాన్ని గమనిస్తే అర్థమవుతుంది.ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మెప్పు పొందడానికి నాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని వీరు నిజంగా ఉద్యమకారులైతే 9 ఏండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు ఆరు సంవత్సరాలు గా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు ఎందుకు పంచడం లేదో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.దాడి ఘటనలో ఉన్న నిందితులు ఈ ప్రెస్ మీట్లో మాట్లాడిన వారందిరితోను కలిసి దిగిన ఫోటోలు, ఖండువా కప్పిన ఫోటోలు వారి సోషల్ మీడియా ఎకౌంటు లో ఉన్నాయి. వారు సిసి కెమెరా ఫుటేజ్ లో కూడా ఉన్నారు.ప్రెస్ మీట్ పెట్టిన కుడా చైర్మన్ సుందర్ రాజ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్, మాజీ కార్పొరేటర్లకు బిఆర్ఎస్ నాయకులకు కండ్లు కనిపించడం లేదా చదువుకున్న విద్యా సంస్థల అధిపతి సుందర్ రాజ్, కూడా చైర్మన్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజుల్లా ఖాన్ మరియు మాజీ కార్పొరేటర్ ఈవిధంగా మాట్లాడం సిగ్గనిపిస్తుంది. బాధితుడు హాస్పిటల్ లో చావు బతుకుల్లో ఉంటె మాకు సంబంధం లేదు. మా పార్టీకి సంభందం లేదు అనడం హాస్యాస్పదంగా వుంది పోలీస్ అధికారులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. 120/బీ సెక్షన్ ఇన్వాల్వ్ చేసి ఇంటరాగేషన్ ద్వారా అసలు కుట్ర దారులను బయటపెట్టాలి.పవన్ పై దాడికి ఎమ్మెల్యేనే కారణం కావాలనే వేరే మీదికి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ దేనన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో విజయ్ భాస్కర్, సోడా కిరణ్ లు గుండాలను పెంచి పోషించి పోషిస్తున్నారని ఆరోపించారు. గంజాయిమత్తులో గుండాలు విచ్చలవిడిగా దౌర్జన్యాలు దాడులు చేస్తూ ప్రజలను భయపెట్టిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అన్ని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తుంటే, సరే మీరు ఈ దాడులకు చేయకపోతే ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఇంత వరకు నువ్వు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు.అధికార దాహంతో భూకబ్జాలకు పాల్పడుతూ, ప్రజాస్వామ్యంలో అభివద్ధి పై ప్రశ్నిస్తే మాపై దాడులు చేయిస్తావా మీ దాడులకు ఎవరు భయపడరు, ఖబర్దార్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వెంటనే పోలీస్ అధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, బంక సరళ, మాజీ కార్పొరేటర్ నసీం జహాన్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకష్ణ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల నిర్లక్ష్యమే ప్రీతి ఆత్మహత్యకు దారి తీసిందా?

పోలీసుల చేతిలో సైఫ్ వాట్సప్ హిస్టరీ

నవతెలంగాణ-మట్టెవాడ

కెఎంసి ఫస్ట్ ఇయర్ పిజి విద్యార్థిని ప్రీతి ఆత్మహత్యయత్నం కేసులో సీనియర్ పి జి వైద్యుడు సైఫ్ వేధింపులు వాస్తవమే అనే సంగతి పోలీసులు స్వాధీనం చేసుకున్న సైఫ్ మొబైల్లో వాట్సప్ చాటింగ్ ద్వారా పోలీసులు తెలిసుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. వేధింపులకు సంబంధించిన ఘటనపై ప్రాథమికంగా చేపట్టిన దర్యాప్తులో వేదింపులు నిర్ధారణ కావడంతోనే గురువారం రాత్రి పోలీసులు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడు సైఫ్‌పై పలు రకాల కేసులను నమోదు చేసినట్లుగా తెలుస్తుంది. నిందితుడు సైఫ్ చేస్తున్న అఘాత్యాల గురించి తన తండ్రికి చెప్పుకున్న ప్రీతీ తన తండ్రి స్వయంగా ఆర్ఎస్సై కావడంతో పోలీస్ ప్రొటెక్షన్ లభిస్తుంధుని ఎదురుచూసినప్పటికి తన తండ్రి పోలీస్‌లకు ఫోన్ చేసి వివరాలు చెప్పిన పోలీసుల నుండి సహకారం లభించకపోవడంతో అదే విషయాన్ని తన కూతురికి చెప్పిధైర్యంగా ఉండాలని చెప్పిన తండ్రి పోలీసుల సహకారం కూడా దక్కడం లేదని తీవ్ర మనోవేదనతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది.సైఫ్ సంబంధించిన రూములో మత్తు మందుకు సంబంధించిన కొన్ని ఔషధాలు లభించినట్లుగా సమాచారం గత కొంతకాలంగా ప్రీతిని వేదిస్తున్న సైఫ్ తనకు పెద్దల వల్ల అండ దండలు ఉన్నాయని ఎవరు తనను ఏం చేయారని ఎవరికైనా చెప్పుకో అని బెదిరించినట్లు విశ్వసనీయ సమాచారం ఈ మేరకు తండ్రి పోలీసులకు చెప్పగా పోలీసులు సీరియస్ గా తీసుకోకపోవడంవల్లే ప్రీతి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని ప్రీతి తల్లితండ్రుల ఆరోపిస్తున్నారు.

మసకబారిన 'మూడో నేత్రం'

- అలంకారప్రాయంగా సీసీ కెమెరాలు
- నాణ్యతాలోపమా ...
- అసాంఘిక శక్తుల కుట్రలో భాగమా?

నవతెలంగాణ-సంగెం

ఒక నిఘానేత్రం (సీసి కెమెరా)వెయ్యి మంది పోలీసులతో సమానం అనే నానుడి కోసం ప్రతి గ్రామంలో, పల్లెల్లో కొంతమంది దాతలు, యువకులు,రాజకీయ నాయకులు, పాలకవర్గాల ఆర్థిక సహాయంతో, పోలీసుల సహకారంతో ఈ నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. కానీ ఇప్పుడు అవి గ్రామాలలో పనిచేసే స్థితిలో లేవు.పర్యవేక్షణ లోపం కారణంగా అలంకారప్రాయంగా మాత్రమే అగుపిస్తున్నాయి. జరిగే సంఘటనలు చూసి రికార్డు చేసుకోలేకపోతున్నాయి. దానివల్ల ఊహించిన ఫలితాలు అందకపోగా అనర్ధాలే సంభవిస్తున్నాయి.పోలీసుల నేరాలు ఛేదించడంలో ఇవి ఎంతగానో ఉపయోగపడతాయనుకున్నారు. కానీ వాటి వల్ల పోలీసులు నేరాలను ఛేదించకపోగా, నేరగాళ్లను గుర్తించకపోగా, పలు అనుమానాలకు తావిస్తున్నాయి. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న క్రమంలో వాటిని నిర్ధారించడానికి, నివారించడానికి వీటిని ఉపయోగించే సందర్భంలో గుడుంబారవాణా, నల్లబెల్లం సరఫరా, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, మొరందందా, బెల్టుషాపుల నిర్వహణ,దొంగతనాలు, దోపిడీలు, తగాదాలు, క్షుద్రపూజలు, మంత్రతాంత్రిక భయాందోళనలను, స్త్రీలపై జరిగే పలు వేధింపుల లాంటి అసాంఘిక కార్యక్రమాలను వీటి ద్వారా నివారించవచ్చు.



మండల కేంద్రమైన సంగెం, కుంటపల్లి గ్రామాలలో మాత్రమే పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయి. మిగతా గ్రామాలలో అందుకు భిన్నంగా సీసీ కెమెరాలు ఎందుకు పనిచేయడం లేదనేది ప్రశ్నార్థకంగా మారింది.పోలీసులు చూసి చూడనట్టు ఉంటున్నారా? లేక కొనుగోలు చేసినప్పుడే తక్కువ నాణ్యత గలవి కొని ఎక్కువ ధర బిల్లు చేశారా?అనేది పలు అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. పోలీసులకు సవాల్ గా ఉండే అనేక నేరాలను సీసీ కెమెరాలు తో చేదించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వాటి ఫలితంగా సామాన్యులకు న్యాయం చేకూర్చి నేరస్తులను శిక్షించారు. ఇటీవల మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలను సీసీ కెమెరాల సహాయంతో పోలీసులు చేదించారు.

కాపులకనపర్తిలో జరిగిన దొంగతనాలను ఛేదించారు. అలాంటి నిఘా నేత్రాలను ఎందుకు అశ్రద్ధ చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి. గ్రామపంచాయతీ పాలకవర్గాలు, పోలీసు సిబ్బంది ఇప్పటికైనా వీటిని సరిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ప్రసవ సమయంలో...ప్రతి రెండు నిమిషాలకు

ఓ మహిళ మృతి

డబ్ల్యూహెచ్‌ఓ ఆందోళన



న్యూయార్క్ : గర్భధారణ, ప్రసవ సమస్యలపై గురువారం ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. గర్భధారణ, లేదా ప్రసవ సమయంలో ప్రతి రెండు నిమిషాలకు ఓ మహిళ మృతి చెందుతున్నదని తాజా గణాంకాలను సూచించే ఓ నివేదిక పేర్కొంది. ఇది తీవ్రంగా ఆందోళన కలిగించే అంశమని డబ్ల్యూహెచ్‌ఓ పేర్కొంది. గర్భధారణ, ప్రసవం అనేవి మహిళలందరికీ ఆశాజనకంగా, సానుకూల అంశంగా ఉండాల్సి ఉండగా.. ఆరోగ్య సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో ప్రపంచవ్యాప్తంగా పదిలక్షలకు పైగా మహిళలకు ఇది ప్రమాదకరంగా మారుతోందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో మరియు అనంతరం ప్రతి స్త్రీ, బాలికలకు సురక్షితమైన ఆరోగ్య సేవలు అందాల్సిన అవసరాన్ని ఈ గణాంకాలు చూపుతున్నాయని అన్నారు. ప్రతి స్త్రీ తన సంతానోత్పత్తి సమయంలో పొందాల్సిన హక్కులను పూర్తిగా అందించాల్సిన ఆవశ్యకతను పునరుద్ఘాటించారు.

ప్రసవానంతరం తీవ్ర రక్తస్రావం, అధిక రక్తపోటు, గర్భధారణ సమయంలో అంటువ్యాధులు, తీవ్రమయ్యే శారీరక సమస్యలు, అసురక్షిత అబార్షన్ కారణంగా వచ్చే సమస్యలు ప్రసూతి మరణాలకు కారణమవుతున్నాయని పేర్కొంది. ఇవన్నీ చాలావరకు నివారించతగినవి, చికిత్స చేయదగినవేనని తెలిపింది. ప్రసూతి మరణాలు పేద, యుద్ధ ప్రభావిత దేశాల్లో అధికంగా ఉంటున్నాయని తెలిపింది.

2000–2015 మధ్య ప్రసూతి మరణాలను తగ్గించడంలో గణనీయమైన పురోగతి కనిపించినప్పటికీ.. 2020 నుంచి ఐదేండ్లలో కొన్ని దేశాల్లో ఆ సంఖ్య అలాగే నిలిచిపోగా, మరికొన్ని దేశాల్లో పెరిగినట్టు ఆ నివేదిక పేర్కొంది. 2016 నుంచి ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ దేశాలు మాత్రమే ప్రసూతి మరణాల రేటుని గణనీయంగా తగ్గించగలిగాయని తెలిపింది. నివేదిక ప్రకారం... ఎనిమిది ఐక్యరాజ్యసమితి ప్రాంతాల్లో యూరప్, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు కరేబియన్ దేశాలలో ప్రసూతి మరణాల రేటు 17 శాతం పెరిగినట్టు పేర్కొంది. రెండు రీజియన్‌లలో ఎలాంటి పెరుగుదల లేదని తెలిపింది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ప్రసూతి మరణాల రేటు 35 శాతం తగ్గగా, దక్షిణాసియలో 16 శాతం తగ్గినట్టు నివేదిక వెల్లడించింది. 2020లో మొత్తం ప్రసూతి మరణాల్లో 70 శాతం ఆఫ్రికాలోని దక్షిణ ప్రాంతాల్లో నమోదైనట్టు పేర్కొంది.

మానవతా సంక్షోభాలను ఎదుర్కొంటున్న తొమ్మిది దేశాల్లో ఈ రేటు ప్రపంచ సగటు కంటే రెట్టింపుగా ఉందని తెలిపింది. సుమారు 2.7 కోట్ల మందికి ఆధునిక కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో లేవని, సుమారు మూడింట ఒకవంతు మంది స్త్రీలు వైద్యులు సిఫార్సు చేసిన ఎనిమిది ప్రసవాంతర తనిఖీల్లో నాలుగింటిని కూడా కలిగి లేరని, అలాగే అవసరమైన ప్రసవానంతర సంరక్షణను పొందడం లేదని నివేదిక తెలిపింది. కరోనా మహమ్మారి ఆరోగ్య సంరక్షణపై కొంత ప్రభావం చూపి ఉండవచ్చని, అయితే వైద్య సదుపాయాలు మెరుగుపరిచేందుకు అదనపు కషి చేయాల్సిన అవసరం ఉందని నివేదిక తెలిపింది.

సురక్షితమైన వైద్యసదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో లక్షలాది కుటుంబాల్లో ప్రసూతి మరణం విషాదాన్ని నింపుతోందని యునిసెఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేథరిన్ రస్సెల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఓకే సంవత్సరంలో 2,80,000 కంటే ఎక్కువ మరణాలు అనైతికమని ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నటాలియా కనెమ్ పేర్కొన్నారు. ఈ మరణాలను అడ్డుకునేందుకు అవసరమైన సాధనాలు, వైద్యజ్ఞానం, వనరులు ఉన్నాయని... కానీ ఇప్పుడు మనకి కావాల్సింది ప్రభుత్వాల చొరవ అని అన్నారు.

మార్చి 2 నుంచి పీసీ డ్రైవర్, మెకానిక్ పోస్టులకు తుది పరీక్ష

నవతెలంగాణ - ప్రత్యేక ప్రతినిధి

కానిస్టేబుల్ డ్రైవర్, మెకానిక్ పోస్టులకు తుది పరీక్షలు మార్చి 2వ తేదీ నుంచి మొదలవుతాయని పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వీవీ శ్రీనివాసరావు గురువారం తెలిపారు. మార్చి 2 నుంచి 21వ తేదీ వరకు ఈ పరీక్షలు అంబర్‌పేట్‌లోని సీపీఎల్ పోలీసు గ్రౌండ్స్‌లో జరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ పోస్టులకు జరిగిన పీఎంటీ, పీఈటీ పరీక్షల్లో నెగ్గిన అభ్యర్థులు తుది పరీక్షకు అర్హులని తెలిపారు. సంబంధిత అభ్యర్థులు తమ అధికారిక వెబ్ సైట్‌లో 25వ తేదీ శనివారం నుంచి 28వతేదీ మంగళవారం వరకు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు అందుకు సంబంధించిన సర్టిఫికేట్‌లను కూడా వెంట తీసుకు రావాలనీ, ఒక రోజు ముందే పరీక్ష జరిగే కేంద్రాన్ని చూసుకుని అడ్మిట్ కార్డులో సూచించిన పరీక్ష తేదీన నిర్ణీత సమయానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

జిల్లా క్రైమ్ రికార్డు బ్యూరోలను పటిష్ట పరుస్తాం : అంజనీకుమార్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర పోలీసులు నేరాల అదుపు, విచారణలో మరింత సామర్థ్యాన్ని సాధించడానికి గాను అన్ని జిల్లాల్లో క్రైమ్ రికార్డు బ్యూరో (డీసీఆర్‌బీ)లను పటిష్ట పరుస్తామని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ గురువారం తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జరిగే నేరాలు, ఆ నేరాలకు కారణాలు, జరుగుతున్న తీరు తెన్నులు, నేరాలలో వస్తున్న మార్పులు, నేరస్తుల ఎత్తుగడల గురించి నేర నమోదు విభాగాలు మంచి విశ్లేషణ జరిపి నివేదికలు రూపొందించడం దర్యాప్తు అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతున్నదని అన్నారు. అయితే సాంకేతికంగా వీటికి మరిన్ని సదుపాయాలు కల్పించడం ద్వారా డీసీఆర్‌బీల పనితీరును మరమరింతగా మెరుగు పరచడానికి కార్యాచరణను రూపొందిస్తున్నామని అంజనీకుమార్ తెలిపారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయే

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీయేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చెప్పారు. ఉప ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఎన్నికలెప్పుడొచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అందులో భాగంగానే పూర్తి స్థాయిలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంస్థాగతంగా బీజేపీయే బలంగా ఉందన్నారు. గురువారం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భవన్‌లో బూత్ స్వశక్తీకరణ అభియాన్ వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, తమిళనాడు సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్.ఇంద్రసేనారెడ్డి, విజయశాంతి, జితేందర్ రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, బంగారు శ్రుతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ కాంగ్రెస్, టీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలకు సంస్థాగతంగా బూత్ కమిటీలు లేవన్నారు.దేశంలోనూ సంస్థాగతంగా బీజేపీ బలంగా ఉందన్నారు. దేశంలో బీజేపీ హ్యాట్రిక్ ఫలితాన్ని సాధించబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ వైఫల్యాలు, కేంద్ర ప్రభుత్వ విజయాలతోపాటు స్థానిక సమస్యలను ప్రస్తావించడం ద్వారా ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకం కలుగుతున్నదని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రగిలించేందుకే మోడీ, బీజేపీనేతలపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని విమర్శించారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే సంస్థాగతంగా పూర్తి స్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరముందన్నారు.

నేను బీఫ్ తింటాను

- మేఘాలయ బీజేపీ చీఫ్



షిల్లాంగ్ : తాను బీఫ్ (ఆవు మాంసం) తింటానని మేఘాలయ బీజేపీ చీఫ్ ఎర్నెస్ట్ మావ్రీ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీఫ్‌పై నిషేధం లేదనీ, ఇతర రాష్ట్రాలు విధించిన ఆంక్షలపై తాను ప్రకటన చేయనని అన్నారు. తమ రాష్ట్రంతో పాటు తాను కూడా బీఫ్‌ను ఆహారంగా తీసుకుంటానని స్పష్టంచేశారు. ఇక్కడి ప్రజల జీవన శైలిలో బీఫ్ కూడా భాగమనీ, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. భారతదేశంలో కూడా అలాంటి నియమం లేదని... కానీ కొన్ని రాష్ట్రాలు మాత్రం ఇటువంటి చట్టాలను ఆమోదించాయని అన్నారు. రాష్ట్రంలో కబేళాలు పరిశుభ్రంగా ఉన్నాయనీ, ఆవులు, పందులను తీసుకువస్తారని.. ప్రజలు వారి ఆహారపు అలవాట్లను అనుసరించి తీసుకుంటారని అన్నారు. ఈ నెల 27న మేఘాలయ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎర్నెస్ట్ మావ్రీ ఈ వ్యాఖ్యలు చేశారు. మేఘాలయ ప్రజలు మార్పును కోరుకుంటున్నారనీ, ఇక్కడ కూడా బీజేపీ అధికారంలోకి వస్తుందని చెప్పుకొచ్చారు. బీజేపీ పాలిత ప్రాంతమైన అసోంలో పశువధ, గో మాంసం రవాణా, విక్రయాలపై నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. హిందువులు నివసించే ప్రాంతాల్లో బీఫ్ తినడంపై నిషేధం విధించాలంటూ ఈశాన్య రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు.

గోరక్ష గూండాల బాధితులకు ఏఐకేఎస్ సాయం

జునైద్, నజీర్ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం



న్యూఢిల్లీ : గోరక్ష గూండాల చేతిలో దారుణ హత్యకు గురైన జునైద్, నజీర్ కుటుంబ సభ్యులు, బంధువులను ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ, సీఐటీయూ నేతలు ఓదార్చారు. రాజస్థాన్ రాష్ట్రం భరత్‌పూర్ జిల్లాలోని ఘాట్మికా గ్రామాన్ని కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, కోశాధికారి పి కృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్, ఏఐఏడబ్ల్యూయూ సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్, రాజస్థాన్ కిసాన్ సభ సహాయ కార్యదర్శి సంజయ్ మాధవ్, సీఐటీయూ హర్యానా రాష్ట్ర అధ్యక్షుడు సత్బీర్ సింగ్ లతో కూడిన బృందం సందర్శించి.. జునైద్, నజీర్ కుటుంబ సభ్యులను పరామర్శించింది.

రెండు కుటుంబాలకు తాత్కాలిక సాయంగా ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున సాయం అందించారు. జునైద్ సోదరులు యూసుఫ్, జాఫర్ తమ బాధను కిసాన్ సభ నేతలతో పంచుకున్నారు. జునైద్ గ్రామంలో చిన్న దుకాణం నడుపుతున్నాడు. జాఫర్ కూతురు పెళ్లి ప్రపోజ్ చేసేందుకు జునైద్ తన స్నేహితుడు, డ్రైవర్ నజీర్‌తో కలిసి ఈ నెల 15న హర్యానా వెళ్లాడు. మరుసటి రోజు, హర్యానాలోని భివానీలోని లోహారులో ఇద్దరు మృతదేహాలు కాలిపోయి ఉన్నాయి. వారిని కిడ్నాప్ చేసి, 15 గంటల పాటు కొట్టి, ఆపై నిప్పంటించారు. కుటుంబానికి న్యాయం చేసేందుకు కిసాన్‌సభ అండగా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు. ఇది మొదటి విడత సాయమని, రెండో విడత మళ్లీ అందిస్తామని అన్నారు. జునైద్ పిల్లలను కూడా నేతలు ఓదార్చారు. నజీర్ ఇంటికి చేరుకున్న నాయకులు అతని సోదరులు మహమూద్, హమీద్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్లింలు, దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా గ్రామంలోని మసీదు దగ్గర నిర్వహించిన నిరసన ధర్నాలో నాయకులు పాల్గొన్నారు. కాగా, జంట హత్యల్లో ప్రధాన పాత్ర ఉన్నట్టు భావిస్తున్న భజరంగ్ దళ్ నేత సోనూ మణేశ్వర్‌ను కాపాడేందుకు ప్రయత్నం జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిందితుల జాబితా నుంచి సోనూ పేరును రాజస్థాన్ పోలీసులు తొలగించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా, అనురాగ్ ఠాకూర్‌లతో సోనూ ఉన్న ఫోటోలు బయటకు వచ్చాయి.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులు ఎక్చేంజ్ భాగస్వామ్యం

నవతెలంగాణ–హైదరాబాద్ : భారతదేశంలో ప్రైయివేటు వలయం లో అత్యంత పెద్ద బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు. యుఏఈలో ఆర్థిక సేవలకంపెనీ లులు ఎక్చేంజ్‌లు భారత్, గల్ఫ్ కార్పొరేషన్ కౌన్సిల్ (జీసీసీ) ప్రాంతాల మధ్య సరిహద్దులకు ఆవల చెల్లింపులను బలోపేతం చేసేందుకు ఒప్పందాలపై సంతకాలు చేసుకున్నాయి. ఈ భాగస్వామ్యం గురించి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రిటెయిల్ బ్యాంకింగ్ గ్రూప్ హెడ్ అరవింద్ వోహ్రా మాట్లాడుతూ.... తమ భాగస్వామ్యం పరస్పర సామర్థ్యాలపై నిర్మితమైందన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, లులు ఎక్చేంజ్ లోని ఉద్యోగులు, వినియోగదారులు తదితర భాగస్వాముల చెల్లింపుల అందుబాటును పొందుతుండగా, లులు ఎక్చేంజ్ నెట్వర్క్ విశ్వసనీయ పేర్లను వినియోగించుకోవచ్చున్నారు. లులు ఫైనాన్షియల్ గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ అదీబ్ అహ్మద్ మాట్లాడుతూ... హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో భాగస్వామ్యం పొందేందుకు, వారి డిజిటల్ బ్యాంకింగ్ పరిష్కరణల లో తమ చెల్లింపులను రెమిటెన్స్–యాజ్–ఏ–సర్వీస్ ప్లాట్ఫారంలో సన్నద్ధంగా ఉంచేందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు. యుఏఈ– భారత్ చెల్లింపుల కారిడార్ ప్రపంచంలోనే అతి పెద్దదన్నారు. ఈ భాగస్వామ్యం యుఏఈలో ఉంటున్న వేలాది భారతీయులకు నగదు బదిలీని సులభం చేసేందుకు ప్రస్తుత సామర్థ్యాలపై నిర్మిస్తున్నామన్నారు.

రసాభాసగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక

- శుక్రవారానికి వాయిదా



న్యూఢిల్లీ : ఢిల్లీ మేయర్ ఎన్నిక ముగిసినప్పటికీ.. ఆప్, బీజేపీ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీని ఎన్నుకునేందుకు గురువారం అసెంబ్లీలో కౌన్సిలర్లు సమావేశమైన కొద్దిసేపటికే సభ రసాభాసగా మారింది. అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. ఎంసీడీ మేయర్‌గా ఎన్నికైన ఆప్ సభ్యురాలు షెల్లీ ఒబెరాయ్ సభ్యుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తుండగా.. బీజేపీ కౌన్సిలర్లు దాడికి దిగారు. కౌన్సిలర్లు కేకలు వేస్తూ, ఒకరిపై మరొకరు పిడిగుద్దుల వర్షం కురిపించుకున్నారు. రేఖా గుప్తా మైక్ లను ధ్వంసం చేశారు. మరికొందరు నీళ్ల బాటిళ్ల, యాపిల్ పళ్లతో పాటు చివరికి బ్యాలెట్ బాక్సులను కూడా విసిరికొట్టారు. కొందరు ఘర్షణ పడుతుంటే.. ఇంకొందరు వీడియోలు తీశారు. దీంతో కౌన్సిల్ కార్యకలాపాలు బుధవారం సాయంత్రం నుంచి ఎనిమిదిసార్లు వాయిదా పడుతూ.. గురువారం కౌన్సిల్ రద్దయింది. దీంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాను స్టాండింగ్ కమిటీ ఎన్నిక నిర్వహిస్తుంటే.. బీజేపీ కౌన్సిలర్లు తనపై దాడి చేసేందుకు యత్నించారని ఢిల్లీ మేయర్ ట్వీట్ చేశారు. బీజేపీ సభ్యుల తీరు సిగ్గుచేటని, అది వారి గుండాగిరికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రజలు తమను విశ్వసించారని, క్రాస్ ఓటింగ్ కు తాము భయపడటం లేదని అన్నారు. బీజేపీ ఓటమి పాలైందని.. అందుకే వారు భయపడుతుండవచ్చని ఎద్దేవా చేశారు. బీజేపీ కౌన్సిలర్ల ప్రవర్తన దిగ్భ్రాంతిని కలిగించిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ మండిపడ్డారు.

క్రోమా మ్యాజికల్ సమ్మర్‌తో మ్యాజిక్‌ను తెరవండి

నవతెలంగాణ : భారతదేశపు మొట్ట మొదటి, ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టా టా గ్రూప్‌నకు చెందిన క్రోమా, తమ అత్యంత ఆసక్తిగా అధిక ఎదురుచూస్తోన్న సమ్మర్‌సెల్‌ను ప్రకటించింది. ఇది వినియోగదారులకు ఎక్కువ ఆఫర్లను హెూమ్ అప్ల యెన్సస్‌పై అందిస్తుంది. ఎండ వేడిమి ఈ సారి ఎక్కువ గా ఉంటుందనే అంచనాలతో పాటుగా ఈసారి ఎండలు కూడా ముందే రావడం, ఉక్కబోత ఉష్ణోగ్రతలు వంటివి ఈ వేసవి అమ్మకాలతో తమ ఇళ్లను ఎండ వేడిమి అధిగ మించేందుకు సిద్ధమయ్యేలా చేసేందుకు తోడ్పడతాయి. శ్రేణి ఎయిర్ కండీషనర్లు, రూమ్ కూలర్లు, రిఫ్రిజి రేటర్లు పై 45శాతం వరకూ తగ్గింపును వినియోగదా రులు ఈ సమ్మర్ సేల్ లో భాగంగా పొందవచ్చు. క్రోమా ఇప్పుడు ఎయిర్ కండీషనర్లను ఎంచుకునేందుకు పరిచయం చేసింది. వినియోగదారులు 350కు పైగా ఏసీలు, 450కు పైగా రిఫ్రిజిరేటర్లను ఎక్చేంజ్, అప్గ్రేడ్ ప్రయోజనాలు, క్యాష్బ్యాక్ ఆఫర్లు, 18 నెలల ఈఎంఐ సిటిసీలు రూ.27,990 ల నుంచి ప్రారంభమైతే, రూమ్ కూలర్లు 5,990 రూపాయలు, క్రోమా ఫ్రాస్ట్ ఫ్రీ రిఫ్రిజిరేటర్లు 21,990 రూపాయలతో ప్రారంభమవుతాయి. ఈ సమ్మర్ సేల్ ప్రతి ఒక్కరూ ఎండ వేడిని అధిగమించేం దుకు తోడ్పడుతుంది. భారీ రిఫ్రిజిరేటర్లతో తమ ఇంటిని ఆధునీకరించాలనే వినియోగదారుల కోసం సైడ్ బై సైడ్ 630 లీటర్ కన్వర్టబల్ రిఫ్రిజిరేటర్లు రూ.64,990 ల ప్రారంభధరతో లభిస్తాయని సంస్థ పేర్కొంది.

తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి

- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

యూత్ కాంగ్రెస్ నేత తోట పవన్‌పై దాడి చేసిన నిందితులపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను గురువారం భట్టి పరామర్శించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీ స్వేచ్ఛగా ప్రచారం చేసుకునేందుకు హక్కు ఉందన్నారు. బీఆర్ఎస్ పాలన నియంతృత్వంగా ఉందని విమర్శించారు.

కేజ్రీవాల్ పీఏను ప్రశ్నించిన ఈడీ

- ఢిల్లీ మద్యం కేసులో...



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ) బిభవ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రశ్నించింది. ఇప్పటి వరకు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఈ కేసులో దర్యాప్తును ఎదుర్కొంటుండగా.. తాజాగా ఈ సెగ ముఖ్యమంత్రిని తాకింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసును ఈడీ, సీబీఐ వేర్వేరుగా విచారణలు జరుపుతున్నాయి. తాజాగా మరోసారి సిసోడియాకు సమన్లు ఇచ్చింది. వచ్చే ఆదివారం ఆయన అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఇప్పుడు ఈ కేసులో కేజ్రీవాల్ పీఏను ఈడీ ప్రశ్నించింది. బిభవ్ కుమార్‌ను న్యూఢిల్లీలోని ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ముందు ప్రశ్నించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) నిబంధనల ప్రకారం దర్యాప్తు అధికారులు అతని వాంగ్మూలాన్ని నమోదు చేశారని అధికారులు తెలిపారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, బిభవ్ కుమార్‌తో సహా కనీసం 36 మంది నిందితులు 170 ఫోన్‌లను ధ్వంసం చేశారని ఛార్జిషీట్‌లో ఈడీ పేర్కొంది. ఈడీ ఇప్పటి వరకు ఈ కేసులో రెండు ఛార్జిషీట్లు, ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవిత వద్ద చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేసిన గోరంట్ల బుచ్చిబాబును సీబీఐ ఇటీవల ఈ కేసులో అరెస్ట్ చేసింది. విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, సమీర్ మహేంద్రు, శరత్ చంద్రా రెడ్డి, బినయ్ బాబులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసింది.

ఈ ఏడాది లోటు వర్షపాతమే

- ఎల్‌నినో పరిస్థితులకు అవకాశాలు
- మే–జూన్‌లో ఏర్పడే ఛాన్స్
- వాతావరణ నిపుణుల అంచనా



న్యూఢిల్లీ : భారత్‌లో ఈ ఏడాది తక్కువ వర్షపాతాలు నమోదుకానున్నాయా? రైతన్నలకు కష్టకాలాన్ని మిగల్చనున్నదా? అంటే అవుననే సమాధానం వినబడుతున్నది. ఈ ఏడాది ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నదనీ, ఇది లోటు వర్షపాతానికి దారి తీయొచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ఇది ముఖ్యంగా రైతులకు ఆందోళన కలిగించే విషయమని విశ్లేషకులు చెప్పారు. ఎల్‌నినో పరిస్థితులు తక్కువ వర్షపాతాన్ని, లానినో పరిస్థితులు అధిక వర్షాభావ పరిస్థిలను కల్పిస్తాయి. ఈ ఏడాది లానినో పరిస్థితులు దూరమవుతాయని ఈ ఏడాది ప్రారంభంలోనే ఐఎండీ వెల్లడించిన విషయం తెలిసిందే. ఫసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న పరిస్థితులు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులకు కారణమవుతున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం కనిపిస్తున్నది. ఇలా మారుతున్న పరిస్థితుల వలన తేలికపాటి ఎల్‌నినో ఏర్పడే అవకాశాలు ఈ ఏడాది కనిపిస్తున్నాయని వావరణ నిపుణులు తెలిపారు. 2019 నుంచి ఇప్పటి వరకు లానినో దిశగా ఉన్నా. ఇప్పుడు పరిస్థితులు మారనున్నాయని చెప్పారు. ఈ ఏడాది మే–జులై లో ఎల్‌నినో వెనక్కి వచ్చే అవకాశం ఉన్నదని అన్నారు.

ఈ ఎల్‌నినో 2015–16 నాటి ఎల్‌నినో లాగా బలమైనదా? అన్నదానిపై రాబోయే కాలంలో కొన్ని సూచనలు అందుతాయని యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ ప్రొఫెసర్ రఘు ముర్తుగుడ్డె తెలిపారు. "ఎల్‌నినో పరిస్థితి వేసవిలో ఏర్పడుతుంది. ఈ ఏడాది మనం లోటు వర్షపాతాన్ని చూసే అవకాశం చాలా ఎక్కువ" అని రఘు చెప్పారు. అయితే, ఎల్‌నినో పరిస్థితులను అంచనాకు అందవనే పేరున్నదని కూడా వాతావరణ నిపుణులు వెల్లడించడం గమనార్హం.

క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే కన్నుమూత



అహ్మదాబాద్ : ప్రముఖ క్లాసికల్ డాన్సర్, పద్మభూషణ్ అవార్డు గ్రహీత కనక్ రెలే (85) గుండెపోటుతో కన్నుమూశారు. ఆమె కొన్నిరోజుల క్రితం గుండెపోటుకు గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కాగా, గురువారం ఉదయం చికిత్స పొందుతూ ఆమె తుదిశ్వాస విడిచినట్టు వైద్యులు వెల్లడించారు. కనక్ రెలే మృతికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సినీనటి హేమామలిని, నృత్య కళాకారిణి సుధాచంద్రన్‌లు సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు.

గుజరాత్‌కు చెందిన కనక్ 1937లో జూన్ 11వ తేదీన జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఆమె.. పశ్చిమబెంగాల్‌లోని శాంతినికేతన్‌లో విశ్వభారతి విశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసం చేశారు. అలాగే మాంచెస్టర్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం చదివారు. ఇక ముంబయి విశ్వవిద్యాలయంలో నృత్యంలో పీహెచ్‌డీ చేశారు. ఈమె భారతదేశపు అత్యంత సృజనాత్మక శాస్త్రీయ నృత్యకారులలో ఒకరిగా పేరు పొందారు. ఆమె నలంద నృత్య కళా మహావిద్యాలయ వ్యవస్థాపకురాలు. శాస్త్రీయ నృత్యానికి ఆమె చేసిన సేవలకు గానూ భారత ప్రభుత్వం ఆమెను పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులతో సత్కరించింది.

తమిళనాడులో ఘోర ప్రమాదం

- బస్సు, ట్రాక్టర్ ఢీకొని ఐదుగురు మృతి
- మరో ఏడుగురికి తీవ్ర గాయాలు
- కృష్ణగిరి సమీపంలో ఘటన



కృష్ణగిరి : తమిళనాడులోని కృష్ణగిరిలో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ కార్మికులతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఒక ప్రయివేటు లగ్జరి బస్సు ఢీ కొనడంతో ఐదుగురు కష్టజీవులు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణగిరి జిల్లాలోని కావేరిపట్నం సమీపంలోని ఎర్రహల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ధర్మపురి జిల్లాలోని నూలహళ్లి తాలూకా శవులూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మికులు ఆంధ్రప్రదేశ్‌లోని డెకోట గ్రామానికి వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్‌పై వెళుతున్నారు. ఈ ట్రాక్టర్‌ను శివకాశీ నుంచి బెంగళూరు వెళుతున్న ఓమ్ని బస్సు ఎర్రహల్లి వద్ద ఢీ కొట్టింది. ఈ సమయంలో ట్రాక్టర్‌పై 12 మంది ఉన్నారు. వీరిలో మూడు నెలల శిశువుతో సహా ఐదుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడగా వారిని కృష్ణగిరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు. మృతుల్ని మునుసామి (50), మల్లి (65), ముతు (20), వాసంతి (45)గా గుర్తించారు. ఈ ప్రమాదంపై కావేరిపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రైవర్ కరుప్పసామి (50)ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదస్థలాన్ని కృష్ణగిరి జిల్లా కలెక్టర్ దీపక్ జాకోబ్ సందర్శించారు. అలాగే వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు.